Sri Lakshminrusimha Parabrahmane Nama:



The svaroopam of the Paramatma, who is the cause for creation, protection, devolution etc of the universe cannot be fathomed by the available pramaanams like perception, inference etc. It is possible only by study of the Vedic literature. In that Vedic literature, Brahmasutras authored by Sage Vyasa stands as the main work to identify Paramaatma. This Brahmasutra had been provided with extensive interpretations by the various Acharyas of Advaita, Visistadvaita and Dvaita in addition to the other systems. Among these, the commentary of Bhagavad Ramanuja stands as the main stay in propagating the Visistadvaita system. By the virtue of its unassailable stature and faithfulness and grandeur, Ramanuja''s Commentary was named by none other than Goddess Sarasvati herself as "SRIBHASHYAM". Its comprehensiveness, grandeur, logical conclusiveness etc. have been acclaimed and the modern European scholars like John Thibaut etc. considered it to be the most logical interpretation of the commentaries of Brahmasutras by various Acharyas..

It contains four chapters. The first Chapter deals with the characteristics and nature of Brahman. The second chapter has systematically established as to who is the Paramatma. The third chapter details the ways and means to reach that Paramatma and the fourth and final chapter deals with the resulting eternal bliss, by such methods of worshipping that Paramatma. Traditionally the subject is being taught by the Acharyas to their disciples over the time.

This magnum opus of Ramanuja as well as the Brahmasutras, being in Sanskrit, it had become difficult for the common man without adequate

knowledge of Sanskrit to understand and follow. As such there are translations into the various Indian languages for the benefit of such enthusiasts.

Sriman Purisai Krishnamacharya swamy, who had authored the commentary for Sribhashyam in Tamil, had his learning of Sribhashyam under Srimad Injimedu Azhagiyasingar and he had been dutifully imparting the knowledge he obtained from his Acharyas, to his disciples during his life time. On the request of many of his disciples, he had undertaken to pen the commentary successfully. His commentary, named “Sukhabodhini” is a very lucid one incorporating all the subtle points learnt from Acharyas as well as faithfully following Sudarsana Bhattar’s Srutaprakaasika and Ranga Ramanuja’s Bhava Prakasika. Sriman Krishnamacharya swamy included Sri Vedanta Desika’s interpretation also by often referring to Sri Desika’ works like Adhikarana Saaraavali, Nyaya siddhanjanam etc.

However, there are no such complete and comprehensive translations available in Telugu. It was the untiring effort of Sriman S.N.C.Raghunathacharya swamy of Warangal that the Sribhashyam had been translated in parts with exhaustive commentary following Srutaprakasika The 4th Chapter and the Jijnaasaadhikaranam of the 1st chapter have been brought out by him. Sensing the gap, Sriman Sribhashyam Srinivasacharyar swami, who was with Sriman SNC, for a considerable period, had translated the Sukhabodhini from Tamil into Telugu and the 2nd Adhyayam was published by our Matham by the grace of HH Srimad 46th Azhagiyasingar Srivan Satakopa Sri Ranganatha Yateendra Mahaadesikan in the year 2016.

Subsequently the 3rd Adhyayam of Sukhabodhini, translated by Sriman Srinivasacharyar into Telugu was published by Srimat Upanishatsidhdhantha Acharya Peetham under the aegis of Sri Sri Sri Ranga Ramanuja Jeeyar Swamy of Kainada in Andhra Pradesh

Now I understand that the vidvans who had gone through the earlier volumes had urged Sriman Srinivasacharyar to bring out Sukhabodhini’s 4th Adhyayam also and it has been worked out and is being published. It is obvious that the versatility of Sriman Krishnamacharyaswami’s Sribhashya Vyakhya has won the appreciation from Telugu Vidvans also.

HH Srimad 46th Azhagiyasingar Srivan Satakopa Sri Ranganatha Yateendra Mahadesikan is very happy to learn about it and blesses Sriman Srinivasacharyar Swamy, with all prosperity in his endeavours. It is the foremost duty of every Telugu knowing Srivaishnava devotee to read this book and carry the order of Sribhashyakara in popularising and propagating the Srivaishnava tradition brought out by Ramanuja.

**Dr. S. Padmanabhachariar**
**Srikaryam**
**Secretary to His Holiness 46th Jeeyar**
**of Sri Ahobila Math**

Camp: East Tambaram , Chennai
July 19, 2020

# శ్రీమత్ ఉపనిషత్ సిద్ధాంత ఆచార్య పీఠము

(రిజిస్టర్ ట్రస్ట్ 327/95, తేది 18-8-95)

శ్రీ జీయర్ స్వామివారి కార్యాలయము
7-7-41, రామారావు పేట
కాకినాడ - 533 004
తూ.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్
ఫోన్ : 0884 - 2371064.

వ్యవస్థాపకులు
పరమహంస పరివ్రాజకాచార్య
శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరంగ
రామానుజ జీయర్ స్వామివారు

తేది : 25-07-2020



శ్రీ ఉ.వే.శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్య స్వామి వారు మాకు చాల ఆప్తులు.

భగవద్రామానుజ విరచిత శ్రీభాష్యమునకు శ్రీమాన్ శ్రీ ఉ.వే. కృష్ణమాచార్యర్ స్వామి వారు రచించిన సుఖబోధిని అనే తమిళ వ్యాఖ్యానానికి వీరి అనువాదం ఇప్పటికే రెండు కోశాలుగా ముద్రితమైనవి. ఇపుడు మూడవ కోశం ప్రకటిస్తున్నారు. రామానుజ సంప్రదాయానికి వీరు చేస్తున్న సేవ అపురూపమైనది.

భగవద్రామానుజుల వారి హృదయం తెలుసుకోవాలనుకొనే వారికి ఈ శ్రీకోశం చాల ఉపయోగకరంగా ఉంటుంది.

వారి కృషికి అనేక మంగళాశాసనములు.

(శ్రీ రంగ రామానుజ జీయర్)

శ్రీమతే రామానుజాయ నమః

న్యాయవేదాన్తవిద్వాన్, ఉభయవేదాంతభాస్కర

## శ్రీ.ఉ.వే.శ్రీమాన్ ఈయుణ్ణి రంగాచార్యస్వామివారు

నరసాపురం.

# సాధువాదము



"ఋచో యజూగ్ంషి సామాని తథైవాథర్వణాని చ, సర్వమష్టాక్షరాన్తస్థమ్" అనే సూక్తి అష్టాక్షరీమహామంత్రంలో నాల్గు వేదాల అర్థం అంతా ఇమిడి ఉన్నదని తెల్పుతున్నది. ఈ మంత్రంలోని మూడు పదాలద్వారా స్వరూప-ఉపాయ-పురుషార్థాలనే మూడు అంశాలు తెలియబడుతున్నాయి అని శ్రీపిళ్ళైలోకాచార్యులవారు ముముక్షుప్పడి అనే రహస్యగ్రంథంలో తెలిపారు. తత్త్వ-హిత-పురుషార్థాలు అనే ఈ మూడు, వేదసారమైన అష్టాక్షరిలో తెలియబడుతున్నందున వేదం సాకల్యంగా ఈ మూడింటిని ఉపదేశించటంలో దృష్టిని కల్గినది- అని ఏర్పడుతున్నది.

బాదరాయణమహర్షి వేదనిర్ణయరూపాలైన వేదాంతాలలో ప్రతిపాదింపబడే అర్థాలను క్రోడీకరించి, పలు సందర్భాలలో తోచే సందేహాలకు తగిన సమాధానాలను తెల్పుతూ బ్రహ్మసూత్రాలను రచించారు. ఈ సూత్రాలు నాల్గు అధ్యాయాలుగా విభాగింపబడ్డాయి. సమన్వయాధ్యాయమనే మొదటి అధ్యాయంలో భగవానుని సర్వకారణత్వం, అవిరోధాధ్యాయమనే రెండవ అధ్యాయంలో భగవానుని జగత్కారణత్వంలో వచ్చిన పలు పూర్వపక్షాలను నిరసించడంద్వారా ఆ కారణత్వంలో ఏ విరోధం లేదనే విషయం, సాధనాధ్యాయమనే మూడవ అధ్యాయంలో భగవానుని మోక్షోపాయత్వం, ఫలాధ్యాయమనే నాల్గవ అధ్యాయంలో భగవానుడే ముక్తప్రాప్యుడనే విషయం తెలుపబడ్డాయి.

ఈ విధంగా బ్రహ్మసూత్రాలలోని మొదటి రెండు అధ్యాయాలు – భగవానుని జగదేకకారణత్వాన్ని, చేతనాచేతనాలకంటే అతడు విలక్షణుడనే విషయాన్నీ భగవానుని సర్వశేషిత్వాన్ని నిరూపిస్తున్నందున, ఇవి తత్త్వప్రతిపాదకాలు. మూడవ అధ్యాయం పరమాత్మయే మోక్షోపాయమని తెల్పుతున్నందున అది హితప్రతిపాదకం. నాల్గవ అధ్యాయం భగవానుడే ముక్తప్రాప్యుడని అంటున్నది కనుక అది పురుషార్థప్రతిపాదకం. ఈరీతిలో అష్టాక్షరి, శారీరకమీమాంస అనే బ్రహ్మసూత్రాలు తత్త్వ-హిత-పురుషార్థప్రతిపాదకాలైనందున ఈ రెండింటిలో గల ఏకవాక్యత స్పష్టమవుతున్నది. ఇంతే కాక, అష్టాక్షరి ద్వారా శ్రీమన్నారాయణుడే పరతత్త్వమని, అతడే మోక్షోపాయమని, అతడే ముక్తప్రాప్యుడని చెప్పబడి

నందున, బ్రహ్మసూత్రాలలోకూడా ఈ మూడు అంశాలు ప్రతిపాదింపబడ్డాయని ఈ రెండింటికి కల ఏకవాక్యతనుబట్టి వ్యక్తమవుతున్నది.

బాదరాయణుల బ్రహ్మసూత్రాలకు భగవద్రామానుజులు పరమప్రామాణికమైన గంభీరమైన శ్రీభాష్యమనే వ్యాఖ్యానాన్ని అనుగ్రహించారు. అంతవరకు వేదవిరుద్ధంగా రచింపబడిన బ్రహ్మసూత్ర-వ్యాఖ్యానాలు ఇందులో సప్రమాణంగా నిరాకరింపబడి, విశిష్టాద్వైతమే వేదార్థానుకూలమని నిరూపింప బడింది. అత్యంతమధురమైన ఈ వ్యాఖ్యకు కంచుకోటవంటి శ్రుతప్రకాశిక అనే వివరణను సుదర్శన భట్టర్ వెలయించారు.

శ్రీరామానుజుల శ్రీభాష్యానికి తదనంతరకాలంలో పలువ్యాఖ్యానాలు, పలు భాషలలో అనువాదాలు వెలువడ్డాయి. ఈ ఉద్గ్రంథం భారతీయభాషలలోనే కాక, ఆంగ్లంవంటి విదేశభాషలలో కూడా అనువదింపబడడం దీనికి గల ప్రాశస్త్యాన్ని, గౌరవాన్ని సూచిస్తుంది. ఇటీవలికాలంలో అహోబిల మఠం ఆస్థానవిద్వాంసులుగా వెల్గిన ప్రసిద్ధవిద్వాంసులు శ్రీభాష్యసింహం ఉ.వే.శ్రీమాన్ పురిశై నడాదూర్ కృష్ణమాచార్యుల వారు తమిళంలో శ్రీభాష్యంలోని రెండవ, మూడవ, నాల్గవ అధ్యాయాలకు విశదమైన, సులభమైన వివరణను రచించారు. ఈ వివరణకు "సుఖబోధినీ" అని పేరు. సంస్కృతభాషతో పరిచయం లేని తమిళదేశంలోని జిజ్ఞాసువులకు ఈ వివరణం శ్రీభాష్యార్థాన్ని గ్రహించడానికి చాలా ఉపయోగ పడింది.

ఈ అనువాదాన్ని ఆంధ్రీకరిస్తే ఆంధ్రదేశంలోని శ్రీభాష్యార్థజిజ్ఞాసువులకు ఉపకారకంగా ఉంటుంది అని తలచిన ఉభయవేదాంతవిద్వాంసులు శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్యస్వామివారు పురిశై కృష్ణమాచార్యస్వామివారి సుఖబోధినీవివరణను ఆంధ్రభాషలో అనువదించారు. రెండవ, మూడవ అధ్యాయాల అనువాదం ఇంతకుముందే ప్రచురింపబడి ఆస్తికుల మనస్సును రంజింపచేసింది. ఇపుడు నాల్గవ అధ్యాయానికి అనువాదం ముద్రణ కానున్నది. శ్రీనివాసాచార్యస్వామివారి అనువాదశైలి చాలా విలక్షణమైనది. వీరి అనువాదం అనువాదంవలెకాక స్వతంత్రరచనగా పాఠకుల మనస్సును ఆకట్టుకొంటుంది. అంత సులభంకాని అనువాదప్రక్రియను వీరు సమర్థవంతంగా నిర్వహించడం వీరికి సంస్కృత-ఆంధ్ర-ద్రావిడభాషలలోగల పాండిత్యాన్ని తెల్పుతున్నది.

భగవద్రామానుజుల శ్రీభాష్యసూక్తులలో పలుచోట్ల ఆళ్వారుల సూక్తులలోని అర్థాలు ప్రకాశిస్తాయి అని మన పూర్వాచార్యుల అభిప్రాయం. ప్రత్యేకించి, నమ్మాళ్వార్ల తిరువాయ్మొళి ప్రబంధంలోని సూక్తులను బ్రహ్మసూత్రాలతో సమన్వయించి శ్రీభాష్యాన్ని శ్రీరామానుజులు రచించారని ఆచార్య-హృదయకారులు నాయనార్ అన్నారు. శ్రీరామానుజుల శ్రీభాష్యసూక్తుల అర్థగాంభీర్యాలు ఆ సూక్తులపై ఆళ్వారుల సూక్తుల ప్రభావాన్ని తెలిపే ఒక సందర్భాన్ని ఇక్కడ ప్రస్తావిస్తాను.

ఫలాధ్యాయమనబడే నాల్గవ అధ్యాయంలోని అనావృత్తిశ్శబ్దాత్ అనే అంతిమసూత్రం ముక్తునకు ఈ లోకంలోకి పునరావృత్తి లేదని తెల్పుతున్నది. ఈ సూత్రాన్ని వ్యాఖ్యానించేటప్పుడు శ్రీరామానుజులు

సూత్రంలోని “శబ్దాత్”హేతువాచకంద్వారా శ్రుతి,స్మృతులు రెండు చెప్పబడుతున్నాయి– అనే అర్థాన్ని సూచిస్తూ ముక్తునకు పునరావృత్తి లేదని తెలిపే, “న ఖలు యావదాయుషమ్” ఇత్యాది ఛాందోగ్య శ్రుతిని, “మాముపేత్య తు కౌన్తేయ! పునర్జన్మ న విద్యతే” అనే స్మృతిరూపమైన గీతావాక్యాన్ని ప్రమాణీకరించారు. అయితే, ఇక్కడ ముక్తునకు పునరావృత్తి లేదనే ఈ ప్రమాణాలలో ఆ విధంగా పునరావృత్తి లేకపోవడానికి గల కారణం ఈ ఉదాహృతప్రమాణాలలో స్పష్టంగా చెప్పబడలేదని, ఆ కారణాన్ని లక్షించే “ప్రియో హి జ్ఞానినోత్యర్థమహం స చ మమ ప్రియః” అనే ఇంకొక గీతావచనాన్ని ఉదాహరిస్తూ, దానిని “స చ పరమపురుషః సత్యసంకల్ప అత్యర్థప్రియం జ్ఞానినం లబ్ధ్వా న కదాచి-దావర్తయిష్యతి” (సత్యసంకల్పాన్ని కల పరమపురుషుడు తనకు చాలా ఇష్టమైన జ్ఞానిని పొందిన తరువాత అతనిని ఏనాడూ విడచిపెట్టడు) అని వివరించి, ముక్తునకు పునరావృత్తి లేకపోవడానికి కారణం అతడు భగవానునకు చాలా ఇష్టమైనవాడు కావడమేనని స్పష్టం చేశారు. ఈ విలక్షణమైన అర్థం ఉదాహృతగీతాప్రమాణంలోని “అత్యర్థమ్” అనే పదాన్ని, “స చ మమ ప్రియః” అనే ప్రయోగంతో అన్వయించడంద్వారా లభిస్తుందనికూడా పై శ్రీభాష్యసూక్తి తెల్పుతున్నది.

శ్రీరామానుజులు ఈ రీతిలో ప్రమాణీకరించిన గీతాసూక్తిని సమన్వయించి బ్రహ్మసూత్రార్థాన్ని వివరించడానికి నమ్మాళ్వార్ల తిరువాయ్ మొழி ప్రబంధంలో చివరలోగల “శూழ்న్దు అతనిల్ పెరియ ఎన్ అవా అఱ చ్చూழ்న్దాయే”( తత్త్వత్రయాన్నికూడా అల్పంగా చేసే నాకుగల ఆర్తిసైతం చిన్నది అనేటట్లు నాపట్ల నీకుగల అభినివేశాన్ని చూపి, నా ఆర్తి అంతా తీరేటట్లు నాతో సంశ్లేషించావు) అనే సూక్తి దోహదం చేసింది– అని మన పూర్వాచార్యుల అభిప్రాయం. ఇంతేకాక, “చేతనలాభం ఈశ్వరునిదే” అనే గుహ్యమైన వేదాంతార్థం కూడా ఇక్కడ ఆళ్వార్లసూక్తిలో వ్యక్తమవుతున్నందున, శ్రీరామానుజులు కూడా “అత్యర్థప్రియం జ్ఞానినం లబ్ధ్వా” అనే వ్యాఖ్యానసూక్తిద్వారా చేతనలాభాన్ని పొందేవాడు భగవానుడేనని స్పష్టం చేశారు. ఈ అర్థం “అంకే భరతమారోప్య ముదితః పరిషస్వజే” అని శ్రీరామాయణంలో ఉపబృంహణం చేయబడింది. “నారాయణాయ” అనే అష్టాక్షరిలోని మూడవపదంలో ప్రకాశిస్తున్నది – అనే అంశంకూడా ఇక్కడ గమనించాలి. ఈ విధంగా శ్రీరామానుజుల శ్రీభాష్యసూక్తి మధురమైన ఉభయవేదాంతార్థాన్ని తెలుపుతున్నది. ఈ అర్థాన్ని శ్రీ పిళ్ళైలోకాచార్యులవారు శ్రీవచనభూషణదివ్యగ్రంథంలో విస్తృతంగా ప్రతిపాదించారు.

ఈ విధంగా నాల్గు మాటలని విన్నపించే అవకాశాన్ని నాకు కల్గించిన సహృదయులు శ్రీమాన్ శ్రీనివాసాచార్యస్వామివారికి కృతజ్ఞతాపురస్సరంగా దాసోహాలను సమర్పిస్తూ, వీరి శ్రీభాష్యానువాదం ఆస్తికపాఠకులకు తృప్తిని, ఆనందాన్ని కల్గించగలదని నమ్ముతున్నాను.

శ్రీభాష్యశ్రీనివాసార్యకలితా కృతిరేధతామ్ ।
శ్రీరామానుజభాష్యార్థజిజ్ఞాసూనాం సదా హృది ॥

నరసాపురం — భాగవతవిధేయుడు
2-9-2020 — ఈ. రంగాచార్యులు

ఓం నమో నారాయణాయ
మహామహోపాధ్యాయ, శాస్త్రభాస్కర,
శాస్త్రరత్నాకర
రాష్ట్రపతి అవార్డు గ్రహీత
**డా. ఎస్.వి. రంగరామానుజాచార్యులు**
క్వార్టర్ నెం. 108, జీవా క్యాంపస్,
జీయర్ ఇండిగ్రేటెడ్ వేదిక్ అకాడమీ క్వార్టర్స్
ఇమెయిల్: svrracharyulu@gmail.com
acharyulusvrr@yahoo.in

శ్రీమతే రామానుజాయనమః
మొబైల్ నెం.: 9441562863, 9676825361
**డైరెక్టర్**
వేదిక్ రీసెర్చ్ అండ్ పబ్లికేషన్స్
జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమీ (జీవా)
శ్రీరామనగర్, ముచ్చింతల్,
పాలమాకుల్ (పో.), శంశాబాద్ (మం.),
రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 509 325.

# అనేకదాసోహములు



స్వామీ! దేవరవారి, "సుఖబోధిని"ని చూచి చాలా ఆనందించినాను, దేవరవారి కృషి అమోఘం. శ్రీవైష్ణవ సత్సంప్రదాయానికి, భగవద్రామానుజుల శ్రీభాష్యం జీవాతువు. దర్శన సామ్రాజ్యంలో దీనికి ఏర్పడిన స్థానం విశేషం. శాంకరభాష్యం తరువాత ప్రాచుర్యం కూడా దీనికే అధికం. దీన్ని ఎందరో దర్శనప్రియులైన మహనీయులు, వారి వారి భాషలలో అనువర్తించుకొని అవగతపరచుకునే ప్రయత్నం చేసి తాము తరించి, ఇతరులను ఉజ్జీవింపచేశారు. తెలుగులో బహుకాలంగా రామానుజ దర్శన సారస్వతంపై ఎంతో కృషి సాగుతోంది. ఇది నిరంతరంగా సాగే ఒక మహాప్రక్రియ. మనకు తెలిసినంతవరకు వెనుకటి వారిలో శ్రీమాన్ కందాడై శేషాచార్యస్వామి చేసినంతటి పరిశ్రమ మరెవ్వరు చేయలేదు. తరువాతికాలంలో శ్రీమాన్ శిరిశినహళ్ కృష్ణమాచార్య శతావధానులు ఎన్నో గ్రంథాలను తెనుగున అందించే ప్రయత్నంచేశారు.

వారిని ఆదర్శంగా తీసికొని దాసుడు కూడా 90 ప్రాంతంలో మన ఆచార్యులైన శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి అనుగ్రహంతో వేదార్థ సంగ్రహవ్యాఖ్య, శ్రీభాష్య జిజ్ఞాసాధికరణానువాదాదులు చేసిన వైనం దేవర వారెరుగుదురు. మన స్వామివారి కటాక్షంతోనే శ్రీభాష్యభగవద్విషయాలను సాకల్యంగా అధికరించి, వారినుండి పొందిన జ్ఞానానికి స్థిరకతను కలిగిస్తున్నారు. ఇది సతీర్థ్యులమైన మాకు చాలా పరితోషాన్ని కలిగించే విషయం.

దేవరవారు అనువాదం చేసిన సుఖబోధినికి చెందిన పూర్వభాగాలను దాసుడు అనుసంధించి

ఆనందించాడు. ప్రస్తుతం అదేక్రమంలో నాల్గవ అధ్యాయానికి చెందిన తెలుగు సుఖబోధినిని సంగ్రహంగా అనుసంధించే అవకాశం కలిగింది. విశేషంగా ముందు ముందు అనుసంధించగలను. చూచినంతమేర దేవరవారి తెలుగు వివరణం, శ్రీభాష్యమూల విధేయంగానే సాగడం ఆనందదాయకం. దేవరవారి అనువాదానికి తమిళమూలం ఆలంబనంగా ఉన్నా, ఇది మీరు చెబితేతప్ప తమిళ గ్రంథానువాదమని తెలియదు. వ్యాఖ్యాన శైలిచాలా ఉపయోగకరంగా ఉంది. సూత్రార్థము, ప్రశ్న, సంగతి, విషయము, సంశయము, పూర్వపక్షము, సిద్ధాన్తము అనే క్రమంలో సాగటంవల్ల శ్రీభాష్యప్రవివిక్షువులకు, ప్రవిష్టులకు మహోపకారకంగా ఉంది అనడంలో సందేహంలేదు. 'ప్రథమాతిక్రమణే కారణాభావాత్' అన్న న్యాయాన్నిబట్టి, ఆవృత్త్యధికరణంతోనే ప్రారంభించి వరుసగా 2, 3 అధికరణములు చూచినాను కేవలం శైలిని గ్రహించడానికే. ముందుముందు విశేషంగా అనుసంధించగలను.

వ్యాఖ్యానంలో అక్కడక్కడ దేశికుల అధికరణ సారావళి, యాదవాభ్యుదయంలాంటి గ్రంథాలనుండి కూడా ఉట్టంకించారు మూలవ్యాఖ్యాత. వాటిని అవికలంగా పొందుపరచారు దేవరవారు. మూలవ్యాఖ్యాత ఉ.వే. శ్రీమాన్ పురిశై నడాదూర్ కృష్ణమాచార్యస్వామివారు. వీరు శ్రీభాష్యంపై వెలయించిన 'సుఖభోధిని' వ్యాఖ్యను పురస్కరించుకొని వీరి వంశానికిగల "శ్రీభాష్య సింహాసనం" అనే బిరుదానికి సార్థకత ఏర్పడింది. వీరు బహుభాషా - శాస్త్ర కోవిదులు. ఈ మహానుభావులు తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ప్రాచ్యకళాశాలలోను, మధురాంతకంలోని సంస్కృత కళాశాలలోను విద్యాధ్యయనం చేశారు. ఈ మాటలు వ్రాస్తున్న దాసుడుకూడా 1965లో తిరుపతిలోని అదే ప్రాచ్య కళాశాలలో అధ్యయనం చేయగల్గడం దాసుని అదృష్టంగా భావిస్తున్నాడు. ఈ మహనీయుని ద్రావిడవ్యాఖ్యను తెలుగులో అనువర్తించిన దేవరవారు మా సతీర్థ్యులు, మా శ్రీభాష్యాచార్యులైన శ్రీభాష్యం అప్పలాచార్య స్వామివారివద్దే ఉభయవేదాన్తాలు అధికరించినారు. ద్రావిడంలో వీరికి అభినివేశం ఉందని మా ఆచార్యులే స్వయంగా చెప్పగా విన్నాను. తాము అధికరించిన ద్రావిడవేదాన్తాన్ని పలువురికి అనుగ్రహించి ఆచార్య ఋణాన్ని కొంతైనా తీర్చుకొనగలిగిన ధన్యులు. ఇప్పుడు శ్రీభాష్య ద్రావిడవ్యాఖ్యనే తెనుగున అనువర్తించి ఋణాన్ని పూర్తిగాకాకపోయినా చాలావరకు తీర్చుకొనగలిగారనే భావిస్తున్నాను. వీరికి శ్రీభాష్యాధ్యేతలు కృతజ్ఞతాబద్ధులై ఉండాలి.

ప్రస్తుతం వీరు ఆవిష్కరిస్తున్న భాగం నాల్గవ అధ్యాయం. దీన్ని ఫలాధ్యాయం అంటారు. ఈ అధ్యాయంలోని ఆవృత్త్యధికరణం నుండి ఇతర క్షపణాధికరణం వరకు ఉపాసనం నిత్యం సాగాలని, బ్రహ్మభావంతోనే ఆత్మోపాసనం కూడా సాగాలని, ఇలాసాగే ఉపాసనలు అన్నీ బ్రహ్మదృష్టిలోనే జరగాలని 'ఆదిత్యాదిమత్యధికరణం' వరకు నిష్కర్షించి, ఆచేసే ఉపాసన ఎలాసాగాలో ఆసీనాధికరణంలో బాదరాయణుడు యోగవిధానంతో నిరూపించడం జరిగింది. ఈ ఉపాసనం ప్రయాణ పర్యన్తం

సాగాలని చెబుతూ, అర్చిరాదిలో ప్రవేశించే క్రమంలో కర్మక్షయం ఎలా జరుగుతుందో విశదపరచాడు బాదరాయణుడు – 'తదధిగమాధికరణం' నుండి 'అనారబ్ధకార్యాధికరణం' వరకు చెప్పి, అగ్నిహోత్రాద్య–ధికరణంలో ఉపాసకులకు కూడా ఆశ్రమకర్మాచరణం ఉపాసనకు బలంచేకూర్చేలా సాగాలని నిష్కర్షించి, 'ఇతరక్షపణాధికరణం'లో పరిశిష్టకర్మనాశానంతరం ఉత్క్రమణ ప్రకారాన్ని రెండవ పాదంలో నిర్వహించాడు. వాగింద్రియ–మనః–ప్రాణాత్మలు–క్రమంగా లయించేవిధానాన్ని 'పరసంప–త్త్యధికరణం'తో ముగించాడు. పరమాత్మతో జీవులకు కలిగే సంపత్తి అవిభాగంగానే **'బ్రహ్మ సంపత్తి'** అని చెప్పాడు. ఆ తరువాత తదోకోధికరణంతో ప్రారంభించి, 'దక్షిణాయణాధికరణం' వరకు ఉత్క్రమణ సమయాన్ని గురించి విశేషంగా చర్చించాడు బాదరాయణుడు.

మూడవ పాదం గతిపాదం. ఇది అర్చిరాదిగతిని ఆయా ఉపనిషద్వచనాలను ఆలంబనంగాచేసికొని చర్చించింది. మార్గ విషయంగా ఉపనిషద్వాక్యాల్లో కనిపించే వచనవిన్యాసంలోని విరోధాభాసాలను పరిహరించారు.

'కార్యాధికరణం'లో విశేషించి అర్చిరాదిగతి పరమపదాన్ని ఉద్దేశించిందా, లేక, చతుర్ముఖ బ్రహ్మను ఉద్దేశించిందా? అని వికల్పించి నిష్కర్షించారు. 'బ్రహ్మలోక' శబ్దార్థాన్ని నిర్ధరించారు.

ఇక నాల్గవది చివరిది అయిన ముక్తిపాదంలో, 'బ్రహ్మసంపత్తి', ముక్తునకులభించే వైభవం, సంకల్పాధికరణంవరకు వివరించి, 'అభావాధికరణం'లో ముక్తునికి శరీరం ఉందా? లేదా? అన్నదాన్ని విచారించి నిర్ధరించారు.

'జగద్వ్యాపారవర్జాధికరణం'లో జీవునికి సృష్టిచేసే యోగ్యత తప్ప మిగిలిన వైభవం, భోగసామ్యం ఉంటాయని చెప్పి, ముక్తునికి పునరావృత్తిలేదని నిష్కర్షించాడు బాదరాయణుడు.

దీనితో ఈ అధ్యాయం ముగిసింది. ఈ అధ్యాయంలోని ప్రతి అంశమూ చాలా ఔత్సుక్యాన్ని కలిగించేదే కావడం విశేషం. ఈ అధ్యాయాన్ని తమిళం నుండి అనువదించమని ప్రార్థించిన శ్రీమాన్ సంపత్కుమారాచార్య ప్రభృతులు సర్వథా అభినందనీయులు. స్వయంగా వీరినాన్నగారు సంపాదించిన 'కందాడ'వారి శ్రీభాష్యానువాదాన్ని మూలంతోపాటు లోకానికందించి కృతకృత్యులైనారు శ్రీమాన్ సంపత్కుమారాచార్యస్వామి. యామునుల సిద్ధిత్రయానువాదం ప్రారంభించారట. త్వరగా పూర్తికావాలని సూర్యదర్శనానికి నోచుకోవాలని ఆశిస్తున్నాను. తమిళంలోంచి తెనుగులోకి అనువదించిన దేవరవారి కృషికి పల్లాండు–అనువాదకర్త అయిన దేవరవారిని గురించి ఈమాటలు వ్రాయమని దివ్యానుగ్రహాన్ని ప్రసాదించిన మనఆచార్యులు అప్పలాచార్యస్వామికి కృతజ్ఞతాపురస్సర దాసోహాలు.

23–7–2020, జీవాప్రాంగణం<br>శ్రీరాంనగరం

దాసుడు, భాగవత విధేయుడు<br>**సముద్రాల వేంకటరంగరామానుజాచార్యులు**

Dr. K. Ramanujacharya,
Retd. Principal M.A., Phd
(CDAC Member)
డా॥ కందాడై రామానుజాచార్య.
రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎం.ఏ., పి.హెచ్‌డి.
(ధార్మిక సలహా మండలి(తి.తి.దే) సభ్యులు)

Tel: 24032123
Res: Plot No.16, New Nagole
Saroor Nagar (P.O)
HYDERABAD 500035
Cell: 9649395111
Date: 27-7-2020

"ప్రాప్తవ్యమర్థం లభతే మనుష్యః"

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

అస్మద్గురుభ్యో నమః

## శ్రీభాష్యంవారి శ్రీభాష్యము.

## అందరికీ సుఖబోధిని.



శ్రీభాష్యం శ్రీనివాసాచార్యస్వామివారు శ్రీభగవద్రామానుజమునివిరచితమైన శ్రీశారీరక-మీమాంసాభాష్యమున శ్రీమాన్ ఉ.వే. పురిశై నడాదూర్ కృష్ణమాచార్యస్వామివారిచేత తమిళములో అనుగ్రహింపబడిన సుఖబోధినీవ్యాఖ్యానమునకు శ్రీమదిత్యాది శ్రీమాన్ ఉ.వే.మహామహోపాధ్యాయ శ్రీభాష్యం అప్పలాచార్య స్వామివారి శిష్య పరమాణువుగా తమనుతాము పేర్కొనుచు తెలుగు అనువాదమును కృపచేసినారు. ఒక ప్రతిని దాసునకు పంపి పరిశీలించ వలయును, మంగళాశాసనములను అందించమని ఆజ్ఞాపించినారు.

శ్రీభాష్యం అప్పలాచార్యులవారి శిష్యులు చేసిన దానిని పరిశీలించగల వారున్నారా? పరిశీలించాలి అనుకొనుట సాహసమే అవుతుంది. అందులో ఈ స్వామివారు శ్రీమాన్ ఉ.వే.శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్యస్వామివారు శ్రుతప్రకాశికా వ్యాఖ్యానాన్ని తెలుగులో వివరిస్తూంటే వ్రాయసకారునిగా ఉన్నారు అని స్వయముగా చెప్పుకొనినారు. స్వామివారు జిజ్ఞాసాధికరణం తరువాత నాలుగవ అధ్యాయాన్ని వ్యాఖ్యానించారు. రెండు, మూడు వ్రాస్తే బాగుంటుందని దాసుడు సుఖబోధిని రెండు, మూడు అధ్యాయాలను తెలుగులో అనువదించి స్వామివారిని కటాక్షించమని విజ్ఞాపనచేస్తే

బాగుంది అనికూడా అన్నారని వివరించారు. శ్రీభాష్యం అప్పలాచార్యుల శిష్యులు, రఘునాథాచార్యస్వామివారి ఆమోదముద్ర పొందిన వారి వ్యాఖ్యానాన్ని ఇక ఇతరులు పరిశీలించుట అసంగతమే అవుతుంది. అందులో రెండుమూడు అధ్యాయాల సుఖబోధినీ అనువాదమును చూచిన తరువాత ఇక దీనిని పరిశీలించిన అవసరం అంతగా ఉండదు. అయినా, మహతామాదేశః శిరోధార్యము కావున వైష్ణవసాంప్రదాయకృత్యమైన మంగళాశాసనమును సమర్పిస్తున్నాను.

ఇది శారీరకశాస్త్రము అనబడుచున్నది. జగచ్ఛరీరకః పరమాత్మా శారీరః. శరీరము కలవాడు శారీరుడు, శారీరస్య శాస్త్రమ్ అని శారీరకము. శారీరం కాయతి ప్రతిపాదయతి శారీరకమ్. అనగా బాదరాయణప్రణీతమైన శాస్త్రము అని శారీరకశాస్త్రమునకు వివరణ. ఇది నాలుగు అధ్యాయములుగా వివరించబడినది. మొదటి అధ్యాయం సమన్వయాధ్యాయము. రెండవది అవిరోధాధ్యాయము. మూడవ అధ్యాయము సాధనాధ్యాయము. నాలుగవ అధ్యాయము ఫలాధ్యాయము. శ్రీభాష్యమునకు ముఖ్యమైన వ్యాఖ్యానము శ్రుతప్రకాశిక అనయా భాష్యస్య భాష్యత్వం అనునది సువచనము. ఇంకా ఇతరులు చాలామంది చాలా వ్యాఖ్యానాలు వ్రాసినారు. తమిళంలో పురిశై నడాదూర్ కృష్ణమాచార్యులవారు సుఖబోధిని అనే వ్యాఖ్యానాన్ని కృప చేసినారు. వారు ఈ సుఖబోధిని అని నామకరణం ఎందుకు చేశారో శ్రీనివాసాచార్యస్వామివారు వారి మాటలలోనే వివరించి యున్నారు. సుఖముగా అనగా సామాన్యముగా సులభముగా అని చెప్పుతారు. సులభముగా తెలియుటకు వీలుగా ఉండునది కావున సుఖబోధిని అని సామాన్యార్థము. వారి మాటలు ఇలా ఉన్నాయి. సుఖదుఃఖధ్వంసః మోక్షః. మోక్షమనగా. సుఖదుఃఖముల ధ్వంసము. అది సుఖాయ దుఃఖధ్వంసః అని. అనగా ప్రకృతిలో ఉన్నవారంతా సుఖమును పొందుటచే ఆ ప్రయత్నములోనే దుఃఖమును పొందుచుంటారు. ఆదుఃఖము ధ్వంసము జరిగితే మోక్షము. అనగా పరమాత్మను చేరితే అతనే సుఖరూపుడు కావున సుఖదుఃఖధ్వంసము అని పెద్దల వ్యాఖ్యానము. కావున సుఖముగా మోక్షము. అందుకే సుఖరూపమోక్షప్రయోజకీభూతశారీరకశాస్త్ర విషయకతత్త్వజ్ఞానసంపాదనాయ ఈ వ్యాఖ్యానము వ్రాయబడినది కావున సుఖబోధినీ అనుచున్నారు. సుఖరూపమోక్షమునకు ప్రయోజకమైన శారీరక శాస్త్రవిషయక తత్త్వజ్ఞానమును సంపాదించుటకు ఈ వ్యాఖ్యానమును వ్రాయుచున్నాను అన్నారు. సుఖముగా తెలియుటకు ..... సుఖము అంటే ఏమిటో తెలియుటకు సుఖమును కలిగించు తత్త్వజ్ఞానమును తెలుపును కావున సుఖబోధిని అనుచున్నారు. మోక్షాభిలాషస్య అనన్తస్థిరపరబ్రహ్మజిజ్ఞాసా హి అనన్తరభావినీ అనుచు తాపత్రయాతురైస్స ఏవ జిజ్ఞాస్యః అని భాష్యంలో భగవానుల వాక్కులవలన శారీరకశాస్త్రమే బ్రహ్మప్రాప్తికొఱకు చేయబడినది అని తెలియుచున్నది ఎందుకంటే నిరతిశయసుఖం అంటే బ్రహ్మప్రాప్తియే.

"నిరస్తాతిశయాహ్లాదసుఖభావైకలక్షణా । భేషజం భగవత్ప్రాప్తిః ఏవాత్యన్తికీ మతా" అన్ని అతిశయములను నిరసించిన ఆహ్లాదసుఖభావమే లక్షణముగా కలది. అనగా భగవత్ప్రాప్తియే. అది భగవదనుభవరూపము. ఇదియే ఆనందరూపము, ఆనందం. ఇది ఆత్యన్తికీ అనినారు. ప్రకృతిలో కలిగే ఆనందాలు ఆత్యన్తికములు కావు. కాలావధికములు. భగవత్ప్రాప్తికూడ ఆనందము కాలావధి లేనిది కావున ఆత్యంతికీ. సర్వకాలములలో ఉండునది. అటువంటి భగవదనుభవమే భేషజం అన్నారు. ఇట్లు భగవత్ప్రాప్తి భగవదనుభవమే సుఖము కావున, అనుభవమును కలిడించు జ్ఞానమును కలిగించునది కావున ఈ సుఖబోధినీ అని నామకరణం చేశాము అని చక్కగా వివరించి యున్నారు. శారీరకశాస్త్రంలో ఈ నాలుగవ అధ్యాయమైన ఫలాధ్యాయంలోనే పరిపూర్ణ బ్రహ్మానుభవరూపఫలాన్ని చాలా విశదంగా ఉపదేశించి యున్నారు. మరి ఆ బ్రహ్మానుభవఫలమే నిరతిశయ సుఖంగావున ఆ సుఖాన్ని గురించిన తత్త్వజ్ఞానాన్ని చాలా స్పష్టంగా,సులభంగా, ఇంకా చెప్పాలంటే సుఖమును కలిగించే రీతిగా చెప్పియున్నారు కావున ఇది అక్షరాలా సుఖబోధినియే. ఇది అన్వర్థమే.

భాష్యంచేత్ వ్యవృణోత్స్వయం యతిపతిః వ్యాఖ్యానవాచాం గాంభీర్యాదనవస్థితిమితమతిః దూరే జనస్తద్గిరామ్ అనికదా ఆచార్యులవారి ఉపదేశం. భాష్యవాక్కులకు మితమతి దూరముగానే ఉంటారు అన్నారు. అలా దూరంగా ఉండువారిని శ్రీభాష్యం శ్రీనివాసాచార్యస్వామివారి సుఖబోధిని తెలుగు అనువాదం దగ్గరికి చేరుస్తుంది. కొద్దిగా ఆపాతంగా శాస్త్రపరిచయమున్నా వీరి అనువాదశైలి, విషయవివరణ అర్థమౌతుంది. శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారు ప్రవచన శిరోమణి. న.చ రఘునాథాచార్యస్వామివారు కవిశాబ్దిక కేసరి. వారివద్ద శుశ్రూష చేసినవారి శైలి, వివరణ ఎలా ఉంటుందో ఆలోచించవలసిన పని లేదు. వీరి అనువాదాన్ని జాగ్రత్తగా పరిశీలించినపుడు అప్రయత్నంగా రఘునాథాచార్యస్వామివారి వాక్యరచనావిధానం వాక్యాలలో కొట్టవచ్చినట్లు కనబడుతుంది. అది పాఠకులను చదువటానికి తెలిసికొనుటకు అభిముఖులను చేస్తుంది. వారివద్ద ఉంటూ, జిజ్ఞాసాధికరణము మొత్తము వ్రాసినారు కదా! చక్కని అనుభవము. అదృష్టము. అది వేదాన్తశాస్త్రజిజ్ఞాసువులకు ఈనాడు ఎంతో ఉపకారకమగుచున్నది. మహానుభావులు తాము ఉపదేశిస్తారు, గ్రంథాలుగా వ్రాస్తారు. ఇతరులచే వ్రాయిస్తారు, తమదగ్గిర వ్రాసినవారితోకూడ గ్రంథాలు వ్రాయిస్తారు. కాలక్షేపాలను సాయిస్తారు. ఇలా పెద్దల అనుగ్రహం బహుముఖీనంగా విలసిల్లుతుంది అనడానికి శ్రీభాష్యం శ్రీనివాసాచార్యస్వామివారి సుఖబోధిని అనువాదమే పెద్ద తార్కాణము.

వీరు తెనిగించిన ద్వితీయ, తృతీయ అధ్యాయములను ఇదివరకే చూచి ఉన్నాము. చూడటమే కాదు, దాసుని శ్రుతప్రకాశికా అనువాదములో వీరు అనుగ్రహించిన సూత్రార్థములను అపుడపుడు

అవగతము చేసుకుంటూ వ్రాయుచున్నాను కావున వీరి శైలి, రచనానువాదము వివరణలో వివరణము కొత్తగా చెప్పవలసినది అంటూ ఉన్నది అంటే అది సాహసమే అవుతుంది. ఇది సర్వజనోపకారకము అనుటలో అతిశయోక్తి కాదు. మరో సహస్రాబ్ది వీరి వ్యాఖ్యానమువలన శ్రీభాష్యం శ్రుతప్రకాశిక, భావప్రకాశిక వ్యాఖ్యానం బుభుత్సువుల హృదయాలలో పదిలంగా నిలుస్తుందనటంలో అతిశయోక్తి ఏమీ లేదు.

ఈ నాలుగవ అధ్యాయములో నాలుగు పాదాలు ఉన్నవి ఆవృత్తిపాదము, ఉత్క్రాన్తిపాదము, గతిపాదము, ముక్తిపాదము అని. అందులో మొదటి ఆవృత్తి పాదమున 11 అధికరణములు, రెండవ పాదమున 11 అధికరణములు, మూడవ ఆధ్యాయమున 5 అధికరణములు, నాలుగవ పాదమున 6 అధికరణములు ఉన్నవి. ఇట్లు ఈ నాలుగవ అధ్యాయమున 85 సూత్రములు కలవు. ఈ అధ్యాయమును, వీరి అనువాదమును శ్రద్ధగా ఏకాగ్రతతో చదివి బ్రహ్మానుభవసుఖమును పొందుతారు అనుటలో ఎటువంటి సందేహము లేదు. శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులవారు ఇటువంటి బ్రహ్మజ్ఞానమును ప్రసాదించు గీతాభాష్యమును, ఉపనిషద్భాష్యమును కూడ శ్రీభాష్యములో మొదటి అధ్యాయమును సుఖబోధినిలో అందించాలని ఇటువంటి జ్ఞానయజ్ఞాన్ని నిరంతరం ఆచరిస్తూ ఉండాలని లోకానికి మహోపకారము చేయాలని, వారికి ఆయురారోగ్య ఐశ్వర్యాలను ఆ శ్రీనివాసుడు ప్రసాదించాలని శ్రియఃపతిని త్రికరణశుద్ధిగా అంజలి ఘటిస్తూ అర్థిస్తున్నాను. చెరువునుండి తూములద్వారా నీరు బయటికి వస్తుంది తూము లేకుంటే కట్టను తెంచుకొని వస్తుంది కాని నిలువ ఉండదు. శ్రీనివాసాచార్య స్వామి ధీకాసారం బ్రహ్మజ్ఞానరసధురితో నిండి ఉన్నది. వాక్కు అనే తూముద్వారా బయటకు వస్తుంది. కాకుంటే కట్టలు తెంచుకొని లేఖినిద్వారా వస్తుంది. జిజ్ఞాసువుల బుద్ధికేదారాలను బ్రహ్మజ్ఞానసస్యఫలాలతో విలసిల్ల చేస్తారని, చేయాలని ఆశిస్తూ

ఇట్లు
భాగవతపాదరేణువు
డా॥ కందాడై రామానుజాచార్య

27-7-2020

SIRISHINAHAL VENKATACHARYA
శిరిశినహాల్ వేంకటాచార్యులు
శాస్త్రవిద్వన్మణి, పండిత రత్న,
ఉభయ వేదాంత వాచస్పతి.
ఉభయ వేదాంత పండిత పరిషత్
భాగ్యనగర శాఖ, గౌరవ సలహాదారులు

శ్రీమతే రామానుజాయ నమః

Mobile : 99088 68075

Resi : Plot No. 48-A,
Lane-2, Shirdi Sai Nagar,
Hasthinapuram Central,
Nagarjuna Sagar Road, L.B.Nagar,
HYDERABAD - 500 079, T.S.

Date :

శ్రీమతే రామానుజాయనమః

## సుమనసః పిబన్తు అన్వహమ్



భగవద్రామానుజులు అనుగ్రహించిన శ్రీభాష్యం అత్యంతగహనమైంది. అందలి శ్రీసూక్తులు మిక్కిలి గంభీరమైనవి. వాటి లోతును గ్రహించడం అందరివల్ల అయ్యే పనికాదు. భగవత్కృప, ఆచార్యకటాక్షంతో పాటు అపారమైన శాస్త్రజ్ఞానం, సునిశితమేధాసంపత్తు గలవారుమాత్రమే, అంతగా కాకున్నా కొంతైన వివరించగలుగుతారు. అదికూడ అపరవ్యాసులుగా ప్రసిద్ధి చెందిన శ్రీమత్ సుదర్శనభట్టర్‌స్వామివారి "శ్రుతప్రకాశికావ్యాఖ్యానము", తిరుమలేశుని ఘంటావతారమైన శ్రీమన్నిగమాన్తదేశికుల "అధికరణసారావళి" వంటి అనేక వివరణాత్మకగ్రంథాలను అధ్యయనం చేసినప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది.

అంతటి ఉత్కృష్టగ్రంథాన్ని శ్రీ. ఉ.వే.శ్రీమాన్ పురిశై కృష్ణమాచార్యస్వామివారు మహావిద్వాంసులైన ఇంజిమేడు శ్రీమదఅకియ శింగరదేశికుల కృపతో అధ్యయనం చేయడం వారు స్వయంగా, న్యాయ మీమాంసావేదాంతాది శాస్త్రాల్లో ప్రకాండపండితులవడంవల్ల భగవద్రామానుజశ్రీసూక్తివైభవం వారికి కరతలామలకమైంది. అందుకు తార్కాణం వారు శ్రీభాష్యానికి అనుగ్రహించిన "సుఖబోధినీ" వ్యాఖ్యానవిధానమే.

వారు తమ ఆచార్యకటాక్షంతో అందుకున్న శ్రీభాష్యామృతతత్త్వాన్ని తమశిష్యపరంపరకు బోధిస్తున్న సందర్భంలో ఎదురుకున్న సాధకబాధకాల అనుభవమే వారిని ఆ వ్యాఖ్యానరచనకు పురికొల్పి ఉంటుంది. సామాన్యశాస్త్రజ్ఞానం కలవారుకూడ భగవద్రామానుజులు అక్షరంఅక్షరంగా విప్పిపోసిన పారాశర్య-వచస్సుధను ఆస్వాదించి తరించాలనే తపన వారి వ్యాఖ్యానవిధానంలో స్పష్టమవుతుంది.

ముఖ్యంగా అధికరణసంగతి క్షుణ్ణంగా వివరించడంలో, అధికరణవిషయంలో కలిగిన సంశయానికి కారణాలను స్పష్టపరచడంలో వారు చూపిన ప్రత్యేకశ్రద్ధ పేర్కొనదగినది. మూలములోని

శ్రుతివాక్యాలకు ఉపనిషత్ భాష్యాన్ని అనుసరించి అర్థాన్ని చెప్పడం, అవసరమైన చోట ఉపనిషత్తులోని ఆ శ్రుతివాక్యం ఏ ప్రకరణంలో చెప్పబడిందో ఆ భాగాన్ని పరామర్శించడం జరిగింది. సామాన్యులుగూడ ఆ విషయాన్ని సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుంది.

అన్నిటికన్న ముందుగా పేర్కొనవలసిన విషయం వారు ప్రతి అధికరణం చివరలో వివరించిన ప్రశ్నోత్తరవిధానం అధికరణంలోని విషయాన్ని పూర్వపక్షసిద్ధాంతరూపంలో సేవించేవారికి కలిగే సందేహాలను తామే పేర్కొని వాటికి సప్రమాణంగా సమాధానం తెలుపడంలో వారు చూపిన శ్రద్ధ అనితరసాధ్యం. ఆ సమాధానాలు కూడ తమకు తోచినవిధంగా కాకుండ శ్రుతప్రకాశికా, అధికరణ సారావళి, అధికరణరత్నమాల, న్యాయసిద్ధాంజనం, తత్త్వసారం, శ్రీమద్భగవద్గీతవంటి ప్రమాణగ్రంథాల సాక్ష్యంగా వివరించడం జరిగింది. ఇది వారి ప్రమాణపారీణతకు నిదర్శనము.

శ్రీభాష్యంలోని నాల్గవ అధ్యాయమైన ఫలాధ్యాయాన్ని వివరించే ప్రస్తుతగ్రంథము వారి పై వ్యాఖ్యానపద్ధతికి అద్దం పడుతుంది.

ఫలాధ్యాయంలో ఉపాసకునికి విద్యాఫలంగా కలిగే పరిపూర్ణబ్రహ్మానందప్రాప్తి నాలుగు అడుగులదూరమే అన్నంత సులభంగా "అఘఅశ్లేషవినాశాలు", "శరీరమునుండి జీవోత్క్రమణము", "అర్చిరాదిమార్గపయనము", "భగవత్ ప్రాప్తి" అనే దశలను వివరించడం జరిగింది. ఆ అధికరణాలను సేవిస్తున్నంతసేపు మన మనస్సు అమృతసాగరాంతర్నిమగ్నమవుతుందనడంలో సందేహం లేదు.

ఇంతటి మృదుమధురమైన వ్యాఖ్యానం తమిళంలో ఉండడంవల్ల తెలుగువారికి కూడ ఉపయోగించాలనే సత్సంకల్పంతో శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్యస్వామివారు దీన్ని తెలుగులోకి అనువదించారు. వారి రచనావిధానం చూస్తే ఇది అనువాదగ్రంథం అనే ఆలోచనే రాదు. అంతటి సహజంగా రసవత్తరంగా వారి కలం కదిలింది. ఎంతటి క్లిష్టవిషయాన్నైనా సుతిమెత్తగా అందించగలిగే ప్రతిభావంతులైన వారి శ్రీభాష్యకాలక్షేపాచార్యులు శ్రీ.ఉ.వే. శ్రీమాన్ మహావిద్వాన్ శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి అనుగ్రహప్రభావం వీరి రచనలో కనిపిస్తుంది.

భగవద్రామానుజుల శ్రీభాష్యరచనలో శ్రీమత్ కూరేశులు లేఖకులుగా తోడ్పడినట్లే శ్రీమదుభయవేదాంతప్రవర్తకాచార్యులు, మహామహోపాధ్యాయులు శ్రీమత్ రఘునాథదేశికులు తెలుగులో అనుగ్రహించిన శ్రీభాష్యశ్రుతప్రకాశికావిశేషాలకు లేఖకులుగా వీరు చేసిన కైంకర్యప్రభావం వీరివిషయవివేచనలో దాన్ని తేలికగా అందించే పద్ధతిలో సాక్షాత్కరిస్తుంది.

ఇలా శ్రీభాష్యసుఖబోధినీవ్యాఖ్యానతెలుగుసేతద్వారా శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్యస్వామి వారు అందించిన భగవద్రామానుజశ్రీసూక్తిసుధను జిజ్ఞాసువులైన తెలుగువారందరు నిరంతరం ఆస్వాదిస్తూ ఆనందించాలని వారు చేసిన ఈ మహోపకారానికి దాసోహములు సమర్పిస్తున్నాను.

భాగవతవిధేయుడు

20.7.2020

శిరిశినహాళ్ వేంకటాచార్యదాసః

శ్రీమతే నారాయణాయ నమః
శ్రీమతే రామానుజాయ నమః

డా. కందాడై అప్పన్ తేవప్పెరుమాళ్ హైదరాబాద్

# సంభావన

*ఆకర్షణాని నిగమాంతసరస్వతీనామ్*
*ఉచ్చాటనాని బహిరంతరుపప్లవానామ్।*
*పథ్యాని ఘోరభవనజ్వరపీడితానామ్*
*హృద్యాని భాన్తి యతిరాజమునేర్వచాంసి॥*



అపరకాళిదాసుగా సంస్కృతమహాప్రబంధకర్తయగు శ్రీమద్వేదాంతదేశికులవారి ఉపమాన సాగరమైన యతిరాజసప్తతి యను స్తోత్రమునందలి శ్లోకమిది. రామానుజచరణవైభవమును తెలియజేయుచున్నది.

అవిస్తృతములై సుగంభీరములైనవి యతిరాజుల సూక్తులు. హిమాలయములనుండి క్రిందికి దిగుచు ప్రవహించు గంగాప్రవాహమువలె శీతలములు స్వచ్ఛములు శివంకరములు ఆరోగ్యకరములైనవి వారి శ్రీసూక్తులు.

క్వచిత్త్వరితగామినీ క్వచనమందమందాలసా యన్నట్లు ప్రవహించే వాగ్రఝరి నకలలోక-సంసారదుఃఖతాపార్తినివారక మైనది.

బద్ధులను శుద్ధిజేసి బహిరంతరుపప్లవములనబడు పొల్లుపదార్థమును ఎత్తిపోసి గాలించే చేటలవంటి కావ్యవిశేషములు గలది, సంసారజ్వరపీడితులకు పథ్యమైనది, యతిరాజులవారు అనుగ్రహించిన శ్రీభాష్యము.

వ్యాససూత్రమున భగవద్రామానుజులు సూక్తికుసుమములను కూర్చి వేదవేదాంతసుగంధము ఉట్టిపడ శ్రీమన్నారాయణుని గళసీమలో నమర్చి స్వామికి సర్వేశ్వరత్వమును సమకూర్చిరి. ఆ పుష్పమాలికయే శ్రీభాష్యమైనది.

భగవద్రామానుజనిర్మితమైన శ్రీభాష్యము

1. వేదవేదాంత, ఇతిహాస, పురాణ ధర్మశాస్త్రాలకన్నింటికి సమన్వయమును సమకూర్చినది.
2. అర్థపంచకజ్ఞానమును అందించినది.
3. పారమార్థికమైన ముక్తిఫలమును సర్వసులభము జేసినది.
4. భగవద్రామానుజులకు జగద్గురునామసార్థకతను సమకూర్చినది.

ఇట్టి శ్రీభాష్యమునకు ఈ వేయిసంవత్సరముల కాలములో అనేకభాషలలో అనేక అనువాదాలు, వివరణలు వ్యాఖ్యానాలు వెలసినవి.

అట్టివాటిలో శ్రీమదహోబిలం ఆస్థానవిద్వాంసులు శ్రీ ఉ.వే.ప్ర కృష్ణమాచార్యస్వామివారు సమకూర్చిన తమిళవ్యాఖ్యానము విశేషమైనది.

అట్టి వ్యాఖ్యానానికి శ్రీ ఉ.వే.ప్ర శ్రీభాష్యం అప్పలాచార్యుల వంశీయులు, వారి శిష్యులైన శ్రీ ఉ.వే.ప్ర శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులు తెలుగు అనువాదము గ్రంథముయొక్క ఫలానుభవము కలుగుట నా భాగ్యము. సాధారణముగా భాషాంతరీకరణము అనేది సామాన్యమైన విషయము కాదు. మూలమునకు తేడా లేకుండా పాఠకులు సులభముగా గ్రహింపదగినట్లు మూలమునుండి అర్థతాత్పర్యదోషము రాకుండ నిర్మించవలసియుండును. అందులో శాస్త్రవిషయగ్రంథములను అనువదించుటలో అనేకులు మూలాన్ని ఉన్నదున్నట్లుగా అనువాదం చేస్తారు.

ఈ అనువాదము ప్రత్యేకమైనా భాష్యానువాదక్రమమును పాటించుచు సూత్రము, సూత్రార్థము, సంగతి, విషయము, సంశయము పూర్వపక్షము, సిద్ధాంతముల క్రమమును స్పష్టపరచుచు రచింపబడినది గనుక గ్రంథము సేవించిన భాగవతోత్తములకు హస్తభూషణమగును. ఈ అనువాదములో అనువాదకర్త సంపూర్ణముగా కృతార్థుడైనాడు. అన్నివిధముల ప్రశంసనీయుడు.

శారీరకమీమాంసాగ్రంథఫలాన్ని నాచేతికే అందించి నాచేతనే అనుభవింపజేసిన స్వామివారికి దాసుడను సర్వదా కృతజ్ఞుడను.

మరిన్ని ఇట్టి సంప్రదాయగ్రంథములను పాఠకలోకమునకు శ్రీమాన్ శ్రీనివాసాచార్యస్వామి వారు ముందు ముందు అందించి మధురఫలాలను అనుభవింపజేస్తారని ఆశిస్తున్నాను

భాగవతదాసుడు

ఓంకార్‌నగర్, సాగర్...రోడ్ — అప్పన్ కందాడై తేవప్పెరుమాళ్

భాగ్యనగరం, హైదరాబాద్ (తెలంగాణ) — 11-08-2020

శ్రీమతే రామానుజాయ నమః

E.A. శింగరాచార్యులు
భారద్వాజనిలయం,
నరసాపురం

15-10-2020

# విజ్ఞప్తి

**తస్మై రామానుజార్యాయ గురూణాం గురవే నమః ।**
**యాథార్థ్యం శ్రుతివాక్యానాం స్వోక్తిభిర్యేన దర్శితమ్ ॥**



భగవద్రామానుజ సంప్రదాయం ఉభయవేదాంత సంప్రదాయం. ఈ సంప్రదాయంలో సంస్కృతవేదాంతం, ద్రావిడవేదాంతం - అనే రెండు కలిపి ఉభయవేదాంతాలుగా వ్యవహరింప బడుతున్నాయి. వేదస్మృతీతిహాస పురాణ వాఙ్మయానికి సంస్కృత వేదాంతమని, ఆ సంస్కృత వేదాంతం లోని తత్త్వాలను ద్రావిడభాషలో మధురంగా ప్రతిపాదించే ఆళ్వార్ల దివ్యప్రబంధాలకు ద్రావిడవేదాంత మని పేరు. శ్రీరామానుజసంప్రదాయంలో ఇవి రెండురెండు నేత్రాలవంటివి తత్త్వప్రతిపాదనలో ఐకకంఠ్యాన్ని కల సంస్కృత-ద్రావిడవేదాంతాలలోని సూక్తులను సమన్వయిస్తూ వివరించే విధానం శ్రీనాథమునుల కాలంనుండి ఆరంభమై, శ్రీమద్యామునులద్వారా, అభివృద్ధిని పొంది, భగవద్రామానుజులవల్ల పరిణతిని పొందింది.

ఈ విషయాన్ని శ్రీదేశికులు "నాథోపజ్ఞం ప్రవృత్తం బహుభిరుపచితం యామునేయప్రబంధైః త్రాతం సమ్యగ్యతీంద్రైః" అని తెలిపారు. ఆచ్చాన్‌పిళ్ళైకూడా "పురా సూత్రైః వ్యాసః శ్రుతిశతశిరోర్థం గ్రథితవాన్ వివవ్రే తం శ్రావ్యం వకుళధరతామేత్యచ పునః। ఉభా వేతౌగ్రంథౌ ఘటయితుమలం యుక్తిభిరసౌ పునర్జజ్ఞే రామావరజసబ్రహ్మముకురః॥" అనే శ్లోకంద్వారా సంస్కృతద్రావిడవేదాంతాలమధ్య ఉండే ఐకమత్యాన్ని పలికారు. బ్రహ్మసూత్రాలకు, తిరువాయ్‌మొళిప్రబంధానికి మధ్య ఉండే అర్థైక్యాన్ని ఈ శ్లోకం స్పష్టంగా తెల్పుతున్నది. అంతే కాక, శ్రీరామానుజులు బ్రహ్మసూత్రాలవ్యాఖ్యానాన్ని తిరువాయ్‌మొళిలోని సూక్తులతో యుక్తియుక్తంగా సమన్వయించి అనుగ్రహించారనికూడా ఈ శ్లోకంవల్ల స్పష్టమవుతున్నది. ఆచార్యహృదయమనే గ్రంథంలో నాయనార్ అనే ఆచార్యులుకూడా ఈ విషయాన్ని స్పష్టం చేశారు.

శారీరకమీమాంసగా వ్యవహరింపబడే అధ్యాయచతుష్టయాత్మకమైన బ్రహ్మసూత్రాల ప్రమేయం తిరువాయ్‌మొళిలోని మొదటి రెండుదశకాలలో సంగ్రహింపబడింది అని ఎమ్బార్‌జీయర్ "వేదశాస్త్ర-ద్రవిడాగమాద్యదశకద్వంద్వైకకంఠ్యమ్" అనే గ్రంథంలో సప్రమాణంగా చూపారు. ఈ అభిప్రాయాన్నే నమ్పిళ్ళైకూడా "వీడుమిన్ ముÃÂవుమ్" అనే తిరువాయ్‌మొళిదశకానికి (1-2) ప్రవేశాన్ని అనుగ్రహించేటప్పుడు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో శారీరకమీమాంసలోని మొదటి రెండు అధ్యాయాల ప్రమేయం "ఉయర్వఱ" అనే మొదటిదశకంలో, చివరి రెండు అధ్యాయాల ప్రమేయం "వీడుమిన్ ముÃÂవుమ్" అనే రెండవ దశకంలో సంగ్రహింపబడింది. "వీడుమిన్ ముÃÂవుమ్" దశకంలోని మొదటి ఎనిమిది పాశురాలలో సాధనాధ్యాయమనే తృతీయాధ్యాయంలోని అర్థం, చివరి రెండు పాశురాలలో ఫలాధ్యాయమనే చతుర్థాధ్యాయంలోని మొదటి రెండుపాదాలలోని అర్థం, పదవ పాశు రంలో చివరి రెండు పాదాలలోని అర్థం తెలుపబడ్డాయి. ప్రస్తుతం, పదవపాశురంలో చతుర్థాధ్యాయ చతుర్థపాదంలోని మొదటి అధికరణంలో తెలుపబడిన అర్థం సూచింపబడిన వైనాన్ని సంగ్రహంగా ఈ క్రింది విధంగా గమనించవచ్చు.

చతుర్థపాదంలోని మొదటి అధికరణం- సంపద్యావిర్భావాధికరణం. ఇందులో - ఆత్మస్వరూపం నిత్యావిర్భూతమై ఉంటుంది కనుక, బ్రహ్మప్రాప్తి కలిగినవానికి అంతకుముందున్న స్వరూపంకంటే భిన్నమైన, అపూర్వమైన ఆకారం కల్గుతుంది అనేది పూర్వపక్షవాద సంగ్రహం. "స్వేనరూపేణాభినిష్పద్యతే" అనే శ్రుతిలోని "అభినిష్పద్యతే" అనే పదానికి అపూర్వమైన సాధ్యమైన రూపం ముక్తునకు కల్గుతుంది- అనే అర్థం తెలుపడమే యుక్తంగా ఉంటుంది- అనేది పూర్వపక్షి చేసే వాదం.

ఈ విధంగా అపూర్వమైన సాధ్యమైన రూపమే కల్గుతుంది- అని అంటే, "రూపేణ" అనే పదానికి ప్రయోగింపబడిన "స్వేన" అనే విశేషణం వ్యర్థమవుతుంది. అందువల్ల, ముక్తజీవునకు అపూర్వమైన ఆకారం కల్గుతున్నది- అని అనడం సరి కాదు. జీవునకు సహజమైన, అపహతపాప్మత్వాది గుణాష్టకంతో కూడిన స్వరూపం సంసారదశలో ప్రకృతిసంబంధంవల్ల ఆవరింపబడి ఉంటుంది. ముక్తదశలో ఆ ప్రకృతిసంబంధం తొలగిపోయినందున, సహజమయిన గుణాష్టకవిశిష్టమైన స్వరూపం ఆవిర్భూతమవుతుంది- అని అనడమే యుక్తం అనేది సిద్ధాంతం.

ఈ అర్థాన్ని - వీడుమిన్ ముÃÂవుమ్- అనే దశకంలోని పదియవ పాశురంలోగల "ఒణ్ పొరుళ్" అనే ప్రయోగం సూచిస్తున్నది. ఇక 'వస్తువు' అనే అర్థమిచ్చే "పొరుళ్" అనే విశేష్యపదం నిత్యవస్తువైన ఆత్మని నిర్దేశిస్తుంది. దానికి విశేషణంగా ప్రయోగింపబడిన "ఒణ్" అనే పదం అందాన్ని, ప్రకాశాన్ని ఆత్మ కలిగి ఉండడాన్ని తెలుపుతుంది. ( ద్రావిడభాషలో "ఒణ్మై" అంటే, అందం, ప్రకాశం

అని అర్థం) బద్ధదశలో ప్రకృతిసంబంధం కారణంగా మసకబారి, పూర్ణంగా ప్రకాశించని గుణాష్టకంతో కూడిన ఆత్మస్వరూపం, ముక్తదశలో ఆ ప్రకృతిసంబంధం ఉండదు కనుక, పూర్ణంగా, అందంగా ప్రకాశిస్తుంది. ఈ అర్థమే ఇక్కడ "ఒణ్" అనే విశేషణపదంద్వారా సూచింపబడింది. నమ్పిళ్ళై ఇక్కడ వ్యాఖ్యానిస్తూ - "వస్తుతాన్ స్వస్మై స్వయం ప్రకాశముమాయ్, ధర్మభూతజ్ఞానమతువుమ్ విషయఙ్గళై గ్రహిత్తు, తన్నైయుమ్ అఱివిక్క క్కడవతాయిరుక్కుమ్" (ఆత్మవస్తువు స్వయంప్రకాశకం. దానికి గల ధర్మభూతజ్ఞానం విషయాలను గ్రహించి, తననుకూడా తెలుపగల్గినదై ఉంటుంది ) అని అన్నారు. ఎమ్బార్ జీయర్ "ఒణ్ పొరుళ్" అనే ప్రయోగాన్ని "స్వరూపావిర్భావమే ముక్తదశైయిలుళ్ళతు- ఎన్ఱు నిర్ణయిత్త అర్థమ్- ఆవిర్భూతాపహతపాప్మత్వాదిగుణాత్మస్వరూపత్తై క్కాట్టుకిఱ "ఒణ్ పొరుళ్" ఎన్గిఱ శబ్దైయాలే స్ఫుటమాక సూచితమాయిÃÂ." (ముక్తదశలో జీవునకు స్వస్వరూపావిర్భావమే కలుగుతుంది అని సిద్ధాంతీకరించిన అర్థం - అపహతపాప్మత్వాదిగుణాష్టకంతో కూడిన ఆత్మ స్వరూపాన్ని తెలిపే "ఒణ్ పొరుళ్" అనే సూక్తిద్వారా స్పష్టంగా సూచింపబడింది) అని వివరించారు. పన్నీరాయిరప్పడి వ్యాఖ్యాత –అWకియమణవాళచ్చీయర్– "ఒణ్ పొరుళ్" అనే ప్రయోగాన్ని - "ఆవిర్భూతస్వరూపమాన విలక్షణాత్మవర్గమ్" అని వ్యాఖ్యానించడం కూడా గమనించవచ్చు.

సంపద్యావిర్భావాధికరణంలోని "ఆత్మా ప్రకరణాత్" అనే మూడవసూత్రాన్ని వ్యాఖ్యానించే టప్పుడు శ్రీరామానుజులు "అతోపహతపాప్మత్వాదిస్వరూప ఏవాయమాత్మా సంసారదశాయాం కర్మాఖ్యావిద్యయా తిరోహితస్వరూపః పరంజ్యోతిరుపసంపద్య, ఆవిర్భూతస్వరూపో భవతి । అతః ప్రత్యగాత్మనోపహతపాప్మత్వాదయః స్వాభావికా గుణాః పరంజ్యోతిరుపసంపన్నస్యావిర్భవన్తి; నోత్పద్యన్తే" (అందువలన అపహతపాప్మత్వం మొదలైన ఎనిమిది గుణాలను కల ఈ ఆత్మయొక్క స్వరూపం సంసారదశలో కర్మ అనే అవిద్యచేత ఆవరింపబడుతుంది. ముక్తదశలో అతడు పరంజ్యోతిస్సు అయిన పరమాత్మను చేరినపుడు అతని సహజస్వరూపం ఆవిర్భవిస్తుంది. అందుచేత, జీవాత్మకు సహజంగా ఉండే అపహతపాపత్వాది గుణాలు అతడు పరమాత్మను చేరినప్పుడు వ్యక్తమవుతున్నాయేతప్ప, కొత్తగా పుట్టటం లేదు) అని సిద్ధాంతం చేస్తూ పలికిన సూక్తుల భావం "ఒణ్ పొరుళ్" అనే ఆళ్వార్ల సూక్తిలో ఇమిడి ఉండడం సుస్పష్టం. ఈ విధమైన ఉభయవేదాంతసమన్వయదృష్టిలో శ్రీభాష్యవ్యాఖ్యానాన్ని గమనించినపుడు శ్రీరామానుజుల శ్రీభాష్యరచనలో ఆళ్వారుల దివ్యసూక్తుల ప్రభావం మధురంగా గోచరిస్తుంది.

ఇటువంటి పరమగంభీరమైన, హృద్యమైన శ్రీభాష్యమహాగ్రంథంలోని హృదయాన్ని సదాచార్యసన్నిధిలో అధికరిస్తేనే అవగతం చేసికోగలిగే అవకాశం ఉన్నది. అయితే ప్రస్తుతకాలంలో ఏర్పడిన పలుపరిమితులకారణంగా ఆ అవకాశం ఇంచుమించుగా సన్నగిల్లిపోయింది. ఈ విషయాన్ని

గుర్తించిన పలువురు విద్వాంసులు ఉదారహృదయంతో ఆయా భాషలలో శ్రీభాష్యానికి అనువాదాలను విశేషమైన వివరణలను అందించారు. అహోబిలమఠం ఆస్థానవిద్వాంసులు, సుగృహీతనామధేయులు అయిన ఉ.వే.శ్రీమాన్ పురిశై నడాదూర్ కృష్ణమాచార్యస్వామివారు శ్రీభాష్యగ్రంథంలోని ద్వితీయ, తృతీయ, చతుర్థాధ్యాయల వివరణను "సుఖబోధినీ" అనే పేరుతో ద్రావిడభాషలో వెలయించారు. ఇది ద్రావిడదేశంలోని శ్రీభాష్యజిజ్ఞాసువులకు కల్పవృక్షమైనది.

ఆంధ్రదేశంలోని ఆస్తికపాఠకులకు మహామహోపాధ్యాయ, ఉ.వే.శ్రీమాన్ శ్రీ.న.చ. రఘునాథాచార్యస్వామివారు అనుగ్రహించిన అద్భుతమైన శ్రీభాష్యవివరణం ఒక వరం. అయితే అది కేవలం జిజ్ఞాసాధికరణంవరకే పరిమితమైనందున శ్రీభాష్యార్థాన్ని పూర్తిగా విశేషంగా గ్రహించే అవకాశం లేకపోయింది. ఈ లోటును గుర్తించిన ఉ.వే.శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్యస్వామివారు ద్రావిడభాషలో శ్రీమాన్ పురిశైనడాదూర్ కృష్ణమాచార్యస్వామివారు అనుగ్రహించిన "సుఖబోధినీ" వివరణాన్ని ఆంధ్రీకరించారు. వీరు చేసిన ద్వితీయ, తృతీయాధ్యాయాల అనువాదం ఇతఃపూర్వమే ప్రచురింప బడింది. ఇపుడు చతుర్థాధ్యాయానువాదం ముద్రణ ఆంధ్రపాఠకుల అదృష్టఫలంగా కానున్నది.

శ్రీమాన్ శ్రీనివాసాచార్యస్వామివారు విద్వత్కుటుంబానికి చెందినవారు. వీరి పితృపాదులు ఉ.వే. శ్రీమాన్ వేంకటనరసింహభాష్యకారాచార్యస్వామివారు గొప్ప పండితులు. శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామివారు విజయవాడసభలకు వారిని ఆహ్వానించి, ఎంతో గౌరవించేవారు. ఈ స్వామివారు యతీంద్రమతదీపికకు చక్కని ఆంధ్రానువాదాన్ని అనుగ్రహించారు. శ్రీభాష్యకారాచార్యస్వామివారితో దాసుని పితామహపాదులు, మహావిద్వాన్, శ్రీమాన్ శేషశింగరాచార్యస్వామివారికి; పితృపాదులు, న్యాయవేదాంతవిద్వాన్ శ్రీమాన్ రంగాచార్యస్వామివారికి చాలా సన్నిహితమైనసంబంధం ఉండేది. వారు పలుమార్లు భాష్యకారాచార్యస్వామివారిని విజయవాడసభలలో సేవించారు.

శ్రీమాన్ శ్రీనివాసాచార్యస్వామివారు తమ పితృపాదులవలె ఉభయవేదాంతాలలో గంభీరమైన జ్ఞానాన్ని గలవారు. మృదుభాషి, స్మితపూర్వభాషి. మహామహోపాధ్యాయ ఉ.వే. శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి సన్నిధిలో ఉభయవేదాంతాలను అధికరించి, వారి విశేషకటాక్షాన్ని పొందినవారు. వరంగల్లు ఉ.వే.శ్రీమాన్ రఘునాథాచార్యస్వామివారి సన్నిధిలో చిరకాలం సేవించి, వారు శ్రీభాష్యవివరణచేసేటప్పుడు శ్రీరామానుజులకు కూరేశులవలె, లేఖనకైంకర్యాన్ని చేసికొన్న ధన్యులు. వారి పూర్ణకటాక్షానికి పాత్రమైనవారు. ఈ స్వామివారిని నేను ఆళ్వార్ దివ్యప్రబంధప్రాజెక్ట్ (టిటిడి)లో పని చేసినప్పుడు పలుసందర్భాలలో జరిపిన సదస్సులకు ఆహ్వానించే అదృష్టం నాకు దక్కింది. ఇంతేకాక, మా పితామహపాదుల తిరునక్షత్రోత్సవచిహ్నంగా ప్రతి ఏడు నరసాపురంలో జరిగే ఉభయవేదాంతసభలకు ఒక పర్యాయం వీరిని ఆహ్వానించి, విశిష్టపండితసత్కారాన్ని సమర్పించుకొనే అదృష్టం కూడా కల్గినది.

దాసునికంటే జ్ఞానంలో, వయస్సులో పెద్దలైన శ్రీమాన్ శ్రీనివాసాచార్యస్వామివారు తాము రచించిన చతుర్థాధ్యాయానువాదగ్రంథాన్నిగూర్చి యత్కించిత్ విన్నపం చేసికొమ్మని నన్ను ఆజ్ఞాపించడం వారి వాత్సల్యానికి గుర్తు. అనువాదం వీరికి సంస్కృతాంధ్రద్రావిడభాషలలోగల లోతైన వైదుష్యాన్ని నిరూపిస్తున్నది. ఎంతో సహజంగా, సులభగ్రాహ్యంగా ఉండే వీరి మధురమైన అనువాదశైలి పాఠకుల మనస్సులను ఆకట్టుకొంటుంది. కత్తిమీద సాముపంటి అనువాదప్రక్రియ వీరికి నల్లేరుమీద నడక అయినది. ఇంతకుముందే శ్రీమాన్ శ్రీనివాసాచార్యస్వామి, శ్రీభాష్యార్థాన్ని వివరించే శారీరకకారికావళి – అనే శ్లోకరూపమైన సంస్కృతగ్రంథానికి పుత్తూర్ ఉ.వే. కృష్ణస్వామి అయ్యంగార్‌స్వామి చేసిన ద్రావిడ వివరణను ఆంధ్రీకరించారు. ఆ గ్రంథం ముద్రింపబడింది కూడా.

ప్రస్తుతం ప్రకటింపబడే తమ చతుర్థాధ్యాయవ్యాఖ్యానానువాదాన్నిగూర్చి విన్నపించుకొనే అవకాశాన్ని దాసునకు కలిగించిన శ్రీమాన్ స్వామివారి సన్నిధిలో కార్తజ్ఞ్యపురస్సరంగా అంజలి ఘటిస్తున్నాను. శ్రీమాన్ శ్రీనివాసాచార్యస్వామివారు పల్లాండు పల్లాండుగా వేంచేసి ఉండి, ఈ విధంగానే మరిన్ని సత్కృతులతో ఆంధ్రదేశంలోని పాఠకులను అనుగ్రహించేటట్లు కృపజేయవలసినదిగా అస్మదారాధ్యదైవం శ్రీనివాసప్రభువును వేడుకొంటున్నాను,

నరసాపురం, చరమావధిదాసుడు

3-9-2020 ఈ.ఏ. శింగరాచార్యులు.

Vyakarana Vidyanidhi, Jyotishacharya
Vyakarana Vedanta Vageesha, Pravachana Siromani
**Dr. S.T.K.S. RangaCharyulu, M.A., Ph.D.,**
Principal (Retd)
A.Y. S. Degree College, Rajahmundry



9182564549
9441037925
9246655571
Res: 60-9-8/2. P&T Colony
Rajahmundry 533105

శ్రీలక్ష్మీహయవదనపరబ్రహ్మణే నమః

# అభినందనవాక్కులు

**తస్మై రామానుజార్యాయ నమఃపరమయోగినే ।**
**యశ్శ్రుతిస్మృతిసూత్రాణామంతర్జ్వరమశీశమత్ ॥**

అస్య మహతో భూతస్య నిశ్వసితమేతదృగ్వేదోయజుర్వేదస్సామవేదోऽధర్వాంగిరసః ఇతిహాసః పురాణం (బృ.2-4-10) ఇత్యాదిశ్రుతివచనములు ఇష్టప్రాప్తికి, అనిష్టపరిహారమునకు ప్రత్యక్ష, అనుమానప్రమాణములచే తెలియబడని కర్మ,జ్ఞాన,భక్తి,వైరాగ్యములను ఉపాయములను తెలుపునదే వేదము. సకలవిద్యలకు సత్సంప్రదాయములకు పరబ్రహ్మ శ్రీమన్నారాయణుని నిచ్వాసరూపముగా ఆవిర్భవించిన అపౌరుషేయమగు వేదరాశియే మూలస్రోతస్సని నిశ్చప్రచము. సకలజీవరాశికి చతుర్విధ ప్రదాయకమగు వేదరాశికి పరమకారుణికులు, సర్వసఙ్గపరిత్యాగులునగు మహర్షులు ఉపపాఠములు లేకుండునట్లు, అట్లే వేదార్థమును తమబుద్ధికిష్టమగు రీతిలో చెప్పకుండుటకు శిక్షా,వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పమను ఆరు వేదాంగములను, మీమాంసాదిశాస్త్రములను వివరించు శాస్త్రములను వివరించిరి. కనుకనే "బ్రాహ్మణేన నిష్కారణో ధర్మః షడఙ్గో వేదోऽధ్యేతవ్యః" అని షడఙ్గవేదాధ్యయనమును విభజించినది శ్రుతి.

అట్టి వేదము రెండుభాగములుగ తెలియుచున్నది. పూర్వభాగమున ఐహికాముష్మికములగు నిత్యనైమిత్తికకామ్యరూపములగు యజ్ఞయాగాదికర్మలు విధింపబడినవి. ఉత్తరభాగము బ్రహ్మజ్ఞాన-బోధకము. దీనినే వేదాంతము అని వ్యవహరింతురు. మంత్రబ్రాహ్మణరూపముగాయున్న వేదమున బ్రాహ్మణాంతర్భాగమగు ఆరణ్యకభాగమే వేదాంతశాస్త్రము. వీటినే ఉపనిషత్తులందురు. ద్వాపర-యుగాంతమున ధర్మము క్షీణించి భక్తిరూపాపన్నమగు బ్రహ్మజ్ఞానము మరుగునపడి అవిద్య అందరిని ఆవరించుచుండ "వ్యాసాయ విష్ణురూపాయ" అని చెప్పినట్లు భగవానుని అంశతో సత్యవతీపరాశరుల కావిర్భవించిన బాదరాయణులను వ్యాసమహర్షి విస్తృతముగ, గంభీరముగాయున్న ఉపనిషత్తత్త్వమును జీవులు సుకరముగ అవగతము చేసుకొని తరించుటకు వీలుగ 156 అధికరణములుగ, 546

బ్రహ్మతత్త్వప్రతిపాదకములగు సూత్రములను వ్రాసిరి. వీటికే బ్రహ్మసూత్రములని ప్రసిద్ధవ్యవహారము. వ్యాసభగవానుని శిష్యులగు జైమిని మహర్షి సాధ్యధర్మప్రతిపాదకమగు పూర్వభాగమునకు 16కాండలుగ సూత్రములు వ్రాసిరి. వీటికి పూర్వమీమాంసాసూత్రములని ప్రసిద్ధవ్యవహారము. ఈ విధముగ సిద్ధసాధ్యధర్మప్రతిపాదకసూత్రములకు మీమాంసాశాస్త్రమని ప్రసిద్ధవ్యవహారము. మరియు ఉపనిషత్ప్రతిపాదితమగు బ్రహ్మతత్త్వము సారభూతముగ 18 అధ్యాయములతో భగవద్గీతగా పరమాత్మముఖము నుండి ఆవిర్భవించబడినది. ఇట్లు ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు, భగవద్గీత అను ప్రస్థానత్రయమునకు వేదాంతశాస్త్రమని ప్రసిద్ధవ్యవహారము.

ఇట్టి బ్రహ్మతత్త్వప్రతిపాదకమగు ప్రస్థానత్రయమునకు భిన్నభిన్నసంప్రదాయప్రవర్తకులైన ఆచార్యులు – ఆచార్య నాగార్జునుడు, పంచశిఖాచార్యుడు, గౌడపాదుడు, శంకరాచార్యులు మొదలగు వారు తమతమ మేధాసంపత్తితో మిథ్యావాదము మొదలగు తమతమ ప్రతితంత్రసిద్ధాంతమునకు అనుగుణముగ భాష్యాదిగ్రంథములను వ్రాసిరి. ఆ రకముగ సకలశ్రుతిప్రతిపాద్యుడగు పరబ్రహ్మయు, వారివారి యుక్తి–కుయుక్తులను పాశములచే బంధింపబడి పెద్ద దిగుడుబావిలోని బురదలో కూరుకుపోయెను.

ఇట్టి దుస్థితినొందిన సకలోపనిషత్ప్రతిపాదితమగు బ్రహ్మతత్త్వమును వక్రీకరణరహితముగ యథాతథముగ లోకమునకందిచ్చి ఉద్ధరించవలెనని శ్రియఃపతి సంకల్పించి తనకు ప్రథమకింకరుడు శేషభూతుడును అగు సహస్రఫణి ఆదిశేషుని సకలోపనిషత్ప్రతిపాదితబ్రహ్మతత్త్వమును వివరణాత్మకముగ లోకమునకందివ్వమని యతిపతి రామానుజులుగా అవతరింపజేసెను. రామానుజులు అవతరించి గురుకులక్లిష్టులై సకలదర్శనసార్వభౌముడై మిథ్యావాదుల వక్రీకరణలతో కలిగిన ఆమ్నాయసరస్వతి శిరోభారమును పోగొట్టదలచి

**ఇదం ప్రథమసంభవత్కుమతిజాలకూలంకషా**
**మృషామతవిషానలజ్వలితజీవజీవాతవః ।**
**క్షరంత్యమృతమక్షరం యతిపురందరస్యోక్తయః**
**చిరన్తనసరస్వతీచికురబంధసైరంధ్రికాః ॥**

అని వేదాంతదేశికులు చెప్పినట్లు సైరంధ్రికాభూమికను ధరించిరి. బౌద్ధాదిభిన్నభిన్నసంప్రదాయప్రవర్తకాచార్యులు ఆమ్నాయసరస్వతికి అంటించిన మాలిన్యమును తుడిచివేయుటకు సహస్రఫణి అవతారముగ అవతరించిన రామానుజదివాకరులు శ్రుతిస్మృతిప్రమాణపూర్వకముగ

బ్రహ్మసూత్రములకు వ్యాఖ్యానభూతముగ శ్రీభాష్యము, వేదాంతసారము, వేదాంతదీపము అను మూడు గ్రంథములను వ్రాసి లోకమునకు అనుగ్రహించిరి. "భగవద్బోధాయనకృతాం విస్తీర్ణాం బ్రహ్మసూత్రవృత్తిం పూర్వాచార్యాః సంచిక్షిపుః తన్మతానుసారేణ సూత్రాక్షరాణి వ్యాఖ్యాస్యన్తే" అని శ్రీభాష్యగ్రంథారంభమున చెప్పిన రీతిలో బౌద్ధాదిసంప్రదాయసిద్ధాంతములు అప్రామాణికములని సప్రమాణముగ నిరూపణచేసి సకలోపనిషత్ప్రతిపాదితసిద్ధాంతమును శ్రీభాష్యమున సమగ్రముగ నిరూపించిరి. సగరుడు దిలీపుడు మొదలగు చక్రవర్తులు సూర్యవంశమున అతివిస్తృతమయిన కీర్తితో రాజ్యపాలన చేసినప్పటికిని వారి వంశమునకు రఘువంశమని సాక్షాత్తు భగవానుడగు రామచంద్రునికి రాఘవుడు అను ప్రసిద్ధవ్యవహారము కల్గినట్లు సకలోపనిషత్ప్రతిపాదకమగు శ్రీభాష్యమునకు "ఎమ్బెరుమానార్ దరిశనమెన్టే యితర్కు నమ్బెరుమాళ్ పేరిట్టు నాట్టి వైత్తార్" – శ్రీరంగనాథుడే రామానుజదర్శనమని శ్రీరంగనాథుడే నామకరణము చేసినట్లు శ్రీమణవాళమహామునులు ఉపదేశరత్తినమాలలో స్పష్టీకరించినారు. ఈ దర్శనమునకే విశిష్టాద్వైతదర్శనమని ప్రసిద్ధి.

విశిష్టాద్వైతమనగా, "విశిష్టం చ విశిష్టంచ విశిష్టమ్". ఏకశేషసమాసము. ద్వయోః భావః ద్వితా, ద్వితైవ ద్వైతమ్. స్వార్థే అణ్ణన్తము. నద్వైతమ్ అద్వైతమ్. విశిష్టం చ తదద్వైతం చ విశిష్టాద్వైతమ్। అట్లే విశిష్టంచ విశిష్టం చ విశిష్టే. ఇతరేతర ద్వంద్వము. విశిష్టయోరద్వైతమ్ విశిష్టాద్వైతమ్. ద్వైతమనగా జీవబ్రహ్మల భేదము. అద్వైతమనగా జీవబ్రహ్మల అభేదము. చిదచిత్తులతో చిత్ చైతన్యము గలది. అచిత్ అనగా, చైతన్యములేనిది అదే జడమగు ప్రకృతి. ఈ రెండుతత్త్వములు ధర్మియగు ఈశ్వర–తత్త్వమును ఆశ్రయించియుండును. ఈ ఆశ్రయణసంబంధమునకు విశేషాకాంక్షవలన శరీరశరీరి–భావసంబంధము, శేషశేషిభావసంబంధము, అవయవావయవిభావసంబంధము, ధర్మధర్మిభావ–సంబంధము అని శాస్త్రీయమర్యాద. కార్యకారణములకద్వైతమే విశిష్టాద్వైతము. ఈ మార్గములోమాత్రమే సగుణనిర్గుణశ్రుతులకు, ఘటకశ్రుతులద్వారా ఏకార్థబోధకత్వరూపసమన్వయము సాధ్యమని బోధాయనాదిపూర్వాచార్యులు చూపినసన్మార్గమున సకలశ్రుతిస్మృతిసూత్రములకు సహస్రఫణి–యవతారమగు రామానుజదివాకరులు శ్రీభాష్యరచన చేసియుండుట ముముక్షులోకమునకు కల్పవృక్షమయినది.

ఈ వేదాంతశాస్త్రమునకు శారీరకమీమాంస అని దార్శనికవ్యవహారము. "అనేనజీవేన ఆత్మనానుప్రవిశ్య" అని శ్రుతి చెప్పినట్లు జీవునికాధారభూతము పార్థివమగు కరచరణాద్యవయవసంఘా–తాత్మకమగు శరీరము, అట్లే శరీరమనగా శేషభూతము. ఈ జగత్తు శరీరముగా అనగా శేషభూతముగా గలవాడు జగన్నియామకుడగు సర్వేశ్వరుడు. "తస్యైష ఏష శరీర ఆత్మా" అని శ్రుతి చెప్పినట్లు సకలజగత్తు

శరీరముగా అనగా శేషభూతముగా కలవాడు పరమాత్మ. "శరీరస్యాయం శారీరః। శారీరం కాయతి ప్రతిపాదయతి ఇతి శారీరకమ్।" అనగా బ్రహ్మమీమాంసా అనబడు జగచ్ఛరీరకపరబ్రహ్మప్రతిపాదక మగు శాస్త్రము బాదరాయణమహర్షి సకలోపనిషత్ప్రతిపాదితమగు బ్రహ్మతత్త్వమును సులువుగ అవగతము చేసుకొని భగవదుపాసనసాధనముతో ఉజ్జీవించవలెనని నిరీహులై 546 సూత్రములు వ్రాసిరి. అవి 156 అధికరణములుగ విభాగమునొందినవి. అట్లే 546సూత్రములు 4 అధ్యాయములుగ విభజించబడి శ్రీశంకరాచార్యులు, భాస్కరాచార్యులు, రామానుజయతీంద్రులు, నింబార్కాచార్యులు, శ్రీమధ్వాచార్యులు, వల్లభాచార్యులు విజ్ఞానభిక్షువు మొదలగు దార్శనికసార్వభౌములు వారివారి ప్రతితంత్రసిద్ధాంతములకు అనుగుణముగ విస్తృతముగా వ్యాఖ్యానించినారు. ప్రథమాధ్యాయమునకు సమన్వయాధ్యాయమని, శాస్త్రీయవ్యవహారము. అనగా, అథాతో బ్రహ్మజిజ్ఞాసా అను ఆదిమసూత్రము నుండి ఏతేన సర్వే వ్యాఖ్యాతా (1-1-138) వరకు ఉపనిషత్సారబోధకములగు బ్రహ్మసూత్రములు అనంతకల్యాణైకతానుడగు పరబ్రహ్మను ప్రతిపాదించుచున్నవని సప్రమాణముగ శ్రీభాష్యమున వ్యాఖ్యానించిరి భగవద్రామానుజులు. 2వ అధ్యాయమును అవిరోధాధ్యాయమని వ్యవహరింతురు. బౌద్ధపాశుపతసాంఖ్యయోగాది దర్శనములలో ఉపనిషద్సర్వార్థములప్రమాణికములని వారు చూపిన శ్రుతివాక్యములు పరబ్రహ్మవాచ్యుడగు పురుషోత్తమునే ప్రతిపాదించుచున్నవని విరోధపరిహారము చూపిన అధ్యాయము. 3వ అధ్యాయము సాధనాధ్యాయము. ముముక్షువయిన బ్రహ్మోపాసకుడు పరబ్రహ్మ శ్రీమన్నారాయణుని ఉపనిషత్తులలో చెప్పబడిన ఉపాసనావిధానములో ఉజ్జీవింపబడునని నిరూపించిన అధ్యాయము సాధనాధ్యాయము. 4వ అధ్యాయము ఫలాధ్యాయము. అందు బ్రహ్మోపాసకుడు ఉపాసనచేయుటచే పునరావృత్తిరహితమగు మోక్షము నొందునని పరమ-ప్రయోజనము వివరింపబడినది.

అధికరణమనగా,

"విషయోచ విశయశ్చైవ పూర్వపక్షస్తథోత్తరమ్। సఙ్గతిశ్చేతి పఞ్చాఙ్గం శాస్త్రేధికరణం స్మృతమ్". ఈ లక్షణము పూర్వోత్తరమీమాంసాదర్శనముల కుభయసాధారణము. పరబ్రహ్మప్రతిపాదకమగు ఒక శ్రుతివాక్యమును చర్చించుట **విషయ**మని పేరు. ఆ శ్రుతివాక్యమునకు అర్థము ఇలా చెప్పితే యుక్తమా, మరొకలా చెప్పితే యుక్తమా అని సంశయవివరణే **విశయ**మగును. ఆ శ్రుతివాక్యమునకు ఇట్లే చెప్పుట యుక్తమని చెప్పుట **పూర్వపక్ష**మని వ్యవహారము. అట్లు చెప్పిన యుక్తులు అప్రామాణికమని నిరూపించి శ్రుతివాక్యార్థనిర్ణయము సప్రమాణముగ వివరించుట "**ఉత్తరపక్షము** అనగా **సిద్ధాన్త** మందురు. ఈ శాస్త్రంలో, అధ్యాయపాదాదులతోను వెనుక అధికరణములో చెప్పినదానికి ఈ

అధికరణములో చెప్పు విషయమునకు సంబంధము చూపుట **సంగతి** యందురు. ఈ విధమైన శాస్త్రీయపద్ధతిలోనే పూర్వోత్తరమీమాంసాభాష్యముల రచన సాగినది.

శ్రీభగవద్రామానుజుల బ్రహ్మసూత్రభాష్యమగు శ్రీభాష్యమునకు సకలాగమతత్త్వవేది, సర్వదర్శనసార్వభౌములు శ్రీసుదర్శనసూరి వజ్రకవచమువంటి శ్రుతప్రకాశిక అను వ్యాఖ్యానమును వ్రాసిరి. వారికి ముందు న్యాయసుదర్శనము, శ్రీభాష్యవివరణము అను కొన్ని వ్యాఖ్యానాలను తత్త్వవేత్తలైన మహానుభావులు వ్రాసిరట. కాని "అనయా భాష్యం భాష్యం" అని సర్వతంత్రస్వతంత్రుడు గొప్ప అద్వైతపండితుడు అప్పయదీక్షితులు చెప్పినట్లు సమగ్రమైన శ్రుతప్రకాశికవ్యాఖ్య అవతరించినాక వెనుక వ్యాఖ్యలు ప్రసిద్ధిని కోల్పోయి అసమగ్రమైనవిగా నామమాత్రమయినవి.

పదవాక్యప్రమాణపారావారీణులైన శ్రుతప్రకాశికాచార్యులవారు ఎంతో భక్తితో "తద్భాష్యం స చ భాష్యకృత్ సచ హరిః సమ్యక్ ప్రసీదన్తు నః"

"ప్రపద్యే ప్రణవాకారం భాష్యం రఙ్గమివాపరమ్। పరస్యబ్రహ్మణో యత్ర శేషిత్వం స్ఫుటమీక్ష్యతే॥

అవిస్తృతాః సుగంభీరా రామానుజమునేః గిరః। దర్శయన్తు ప్రసాదేన స్వంభావమఖిలం దృఢమ్॥ అని వారి నమ్రతను చూపిన శ్రీవైష్ణవాచార్యపరంపరలో అత్యన్తప్రామాణికమైన మహాచార్యులు. తరువాతవచ్చిన వ్యాఖ్యానములకు శ్రుతప్రకాశిక ఆకరము వంటిది. అతిప్రౌఢమైన శ్రుతప్రకాశికకు కూడ తూలిక, చంపకేశీయం, భావప్రకాశిక, గురుభావప్రకాశిక, తాత్పర్యదీపక, గూఢార్థసంగ్రహము మొదలగు కొన్నివ్యాఖ్యానములు ముద్రితాముద్రితములైనవి ఆవిర్భవించినవి.

అటువంటి శ్రుతప్రకాశికను, భాష్యార్థదర్పణము, తత్త్వటీక, న్యాయసిద్ధాంజనము, అధికరణ సారావళీ మొదలగు గ్రంథముల పరిశీలనాపూర్వకముగ త్రయ్యంతనిష్ణాతులు శ్రీమాన్ పురిశై నడాదూర్ కృష్ణమాచార్యులవారు భగవద్రామానుజులు శ్రీభాష్యం వ్రాసినపూర్వోత్తరపక్షములకు వివరణ-పూర్వకముగ సిద్ధాంతవిశేషార్థాలను తమిళభాషలో సుఖబోధినీ అను వ్యాఖ్యానాత్మకగ్రంథమును వ్రాసినారట.

ఈ వ్యాఖ్యానగ్రంథమునకు శ్రీనివాసపరబ్రహ్మ ఆచార్యకటాక్షమును పొందిన ఒక మహానుభావునిచే తెనుగుభాషలో అనువాదాత్మకముగ చక్కని గ్రంథమును ఆవిర్భవింపచేయవలయునని సంకల్పించియుండును. ఆ మహానుభావులే మా సతీర్థులు శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులు. అన్నగారి యందు ఒక వైశిష్ట్యమున్నది. ఇట్టి వైశిష్ట్యము కొద్దిమందిలో చూచినాను. అది ఏమన – వీరు మెకానికల్ ఇంజనీర్. రూర్కేలా స్టీల్ ప్లాంట్‌లో చిరకాలము ఇంజనీరుగా ఉన్నతపదవులను నిర్వహించి

నారు. సామాన్యముగ ఒక వ్యాపారవేత్త భిన్నమైన మరొక వ్యాపారములోకూడ రాణించును. ఒక శాస్త్రమును చక్కగా అధ్యయనము చేసి, అధ్యాపనాదినైపుణ్యము సంపాదించిన పండితుడు మరొక శాస్త్రమును సులువుగ అధ్యయనము చేసి అందుకూడ నైపుణ్యమును సంపాదించగలడు. కారణము వారి వృత్తిప్రవృత్తులకు సామానాధికరణ్యము. కాని ఒక మెకానికల్ ఇంజనీర్ దానికి సంబంధించిన వృత్తిని చేసి వేదాంతశాస్త్రమందు చక్కని పాండిత్యము సంపాదించుట చాల అరుదు. కష్టము. కారణము వారి వృత్తిప్రవృత్తులకు సామానాధికరణ్యము లేకపోవుట. అట్టి అరుదైన పండితులు మా అన్నగారు శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులవారు.

వారి పితృపాదులసన్నిధిలో తమిళభాషను అధ్యయనము చేసి, ఆ భాషయందు చక్కని నైపుణ్యతను సంపాదించినారు. అంతియేకాక కొన్ని తమిళవ్యాఖ్యలను తెనుగున అనువదించిన పండితులు. మా గురుచరణులు పరమపదవాసులు మహామహోపాధ్యాయ ఉ.వే. శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యస్వామి వారి సన్నిధిలో శ్రీభాష్యాదులు సేవించి, మా గురుచరణులు పరమపదవాసులు, కవిశాబ్దికకేసరి, మహామహోపాధ్యాయ ఉ.వే. శ్రీమాన్ శ్రీ.న.చ. రఘునాథాచార్యస్వామివారికి వ్రాయసకారుడై గహనమైన వేదాన్తశాస్త్రవిషయములను చాల సులభముగ ఆకళింపు చేసుకొన్న వేదాంతతత్త్వజ్ఞులు మా అన్నగారు. అట్టివారి పాండిత్యప్రకర్షకు కరదీపికే ఈ పురిశై కృష్ణమాచార్యస్వామివారి సుఖబోధినికి సమగ్రమైన ఈ తెనుగు అనువాదము. అర్చిరాద్యధికరణమున వీరు చేసిన అనువాదము సమన్వయము చాల సమగ్రముగ, శాస్త్రసమ్మతముగను వివరింపబడినది. వేదాంతదేశికులు చూపిన సమన్వయము శ్రీభాష్యముననుసరించియే యున్నదను విషయము చక్కగ ఆవిష్కరించిరి. అట్లే అసృత్యుపక్రమా-ధికరణమునకు సుఖబోధినీ వ్యాఖ్యానసహిత శ్రీభాష్యమును సమగ్రముగ వివరించినారు. ఇట్టి చాలా విశేషములు ఈ అనువాదగ్రంథములో నిక్షిప్తమయియున్నవి. ఇట్టి సమగ్రమయిన వ్యాఖ్యానాత్మక అనువాదమును ముముక్షులోకమునకు అందించిన శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులవారు ఆచార్యానుగ్రహ-పూర్వకముగ శ్రీనివాసపరబ్రహ్మకటాక్షముతో చిరకాలము లీలావిభూతిలో చక్కని ఆరోగ్యముతో వేంచేసియుండి ఇంకా ఎన్నో గ్రంథములను మాదృశులకు అనుగ్రహించే విధముగ శ్రీనివాసుని ప్రార్థిస్తూ స్వస్తి.

**పుణ్యాంభోజవికాసాయ పాపధ్వాంతక్షయాయచ ।**
**శ్రీమానావిరభూద్భూమౌ రామానుజదివాకరః ॥**

ఇట్లు
రామానుజదాసుడు
**S.T.K.**శ్రీరంగాచార్యులు.

15-08-2020
రాజమండ్రి.

శ్రీమతే రామానుజాయ నమః

**"పండితరత్న", "విద్యాప్రవీణ"**
**డా॥ కందాళ లక్ష్మీనారాయణ,** M.A., Ph.D.,
**నెల్లూరు.**

## సువర్ణామోదం

**చూడామణీకృతశ్రీమన్మన్నాథపదపఙ్కజాః ।**
**జయన్తి సన్తస్సతతం జగత్కల్యాణహేతవః ॥**



శ్రీభాష్యకారుల శ్రీసూక్తి అతిసంగ్రహము, పరమగంభీరము. అది అవగతం కావడానికి ప్రమాణభూతమైన శ్రీభాష్యం, ప్రమాతలైన శ్రీభాష్యకారులు భగవద్రామానుజులు, ప్రమేయమైన పరమపురుషుడు శ్రీహరి తమపట్ల ప్రసన్నులు కావాలని ప్రబంధాదివైలక్షణ్యప్రకాశనగర్భంగా శ్రుతప్రకాశికాచార్యులవారు ఆశాసించారు. శాస్త్రగ్రంథాలు స్వరూపతః వివరణాపేక్షను కలిగియుంటాయనేది విదితమే. ఈ కారణంగానే ప్రౌఢగంభీరశైలీవిలక్షణమైన శ్రీభాష్యానికి నాటినుండి నేటిదాకా కూడా ఎన్నెన్నో విపులమైన వ్యాఖ్యానాలు, అనువ్యాఖ్యానాలు విశ్లేషణాత్మకగ్రంథాలు అవతరించి ప్రశస్తిని పొందాయి. వీటిలో వ్యాఖ్యలు శ్రుతప్రకాశిక, శ్రుతప్రదీపిక, తత్త్వటీక, న్యాయసుదర్శనమ్, మూలభావప్రకాశిక, భాష్యదర్పణం, భావచంద్రిక మొదలైనవి.

అనువ్యాఖ్యలు – భావప్రకాశిక (శ్రుతప్రకాశికావ్యాఖ్య) మొదలైనవి.

విశ్లేషణాత్మకములు – తత్త్వసారము, ప్రమేయసారము, ప్రమేయమాల, తత్త్వముక్తాకలాపము, విషయవాక్యదీపిక మొదలైనవి. యతీంద్రమతదీపికకూడా వీటిలోనే చేరుతుంది. ఇవిగాక, శ్రీభాష్యసిద్ధాంతాన్ని ఆలంబనంగా చేసికొని వెలువడిన నయమయూఖమాలిక (శ్రీమదప్పయదీక్షితులు– చతుర్మతసార–సంగ్రహములోనిది) మొదలైనవికూడా ఇక్కడ ప్రస్తావింపదగినవి.

వ్యాఖ్యాగ్రంథాలు వివరణస్వభావాన్ని బట్టి రెండు విధాలుగా ఉంటాయి. కొన్ని మూలగ్రంథాన్ని క్రమంగా వివరించి సమన్వయించుకొంటూ అధ్యేతలను ముందుకు తీసికొనివెళతాయి. మఱికొన్ని, మూలగ్రంథంలోని సైద్ధాంతికఅంశాలను చర్చిస్తూ అధ్యేతలకు సిద్ధాంతవిషయంలో సదవగాహనం

కలగడానికై సమకాలంనాటికి వెలువడిన విరుద్ధవాదాలను పరామర్శించి వాటిని సయుక్తికంగా నిరసిస్తూ మూలకారుని సిద్ధాంతాన్ని సుప్రతిష్ఠితం చేస్తాయి. శ్రుతప్రదీపిక, మూలభావప్రకాశిక మొదలైన వ్యాఖ్యలు మొదటి వర్గానికి చెందినవికాగా, తత్త్వటీక, న్యాయసుదర్శనం మొదలైనవి రెండవ వర్గంలో చేరుతాయి. శ్రుతప్రకాశిక, భాష్యదర్పణం, భావచంద్రిక మొదలైనవి ఉభయవిధంగాను రంజింపజేస్తాయి.

ఈ వ్యాఖ్యానజాతమంతా సంస్కృతభాషకు చెందినది కాగా, వాఙ్మయప్రపంచంలో ముఖ్యంగా శ్రీవైష్ణవవాఙ్మయంలో అనువాదయుగంగా పేర్కొనదగిన ఈ కాలంలో పలు ఇతరభాషలలోని మూలగ్రంథాలకు, వ్యాఖ్యలకుకూడా ప్రతిపదానువాదములు భావానువాదములు విరివిగా పెద్దలచే అనుగ్రహింపబడుతున్నాయి. ఇవి సంస్కృతభాషతో అంతగా పరిచయం లేనివారికి సిద్ధాంత, సంప్రదాయ-తత్త్వావగాహనం కలగడంకోసం, లోకంలో సిద్ధాంతసంప్రదాయప్రచారంకోసంకూడా ఎంతో ఉపకరిస్తున్నాయి. ఇవి సిద్ధాంతపరిమళం పదిమందికీ అందాలనే ఉడైయవరుల హృదయాబ్ధినుండి వెలువడిన తరంగాలని భావించవచ్చు.

ఈ క్రమంలోనే ప్రస్తుతగ్రంథం - ఫలాధ్యాయం అనబడే శ్రీభాష్యంలో నాలుగవ అధ్యాయానికి శ్రీ.ఉ.వే.శ్రీమాన్ పురిశై నడాదూర్ కృష్ణమాచార్యస్వామివారు తమిళంలో ప్రసాదించిన "సుఖబోధిని" వ్యాఖ్యానానికి అనువాదరూపంగా శ్రీ.ఉ.వే.శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్యస్వామివారిచే ఆంధ్రీకరింప బడిన సుఖబోధినీ వ్యాఖ్య అవతరించింది. దీనికి ముందు 2,3, అధ్యాయాల వ్యాఖ్య వెలువడిన నేపథ్యాన్ని వ్యాఖ్యాతయే తమ ముందుమాటలో వివరించేరు.

"సుఖబోధిని" పేరుకు తగినట్టు అత్యంతసరళము విశదతమమూను. "బాలానాం సుఖబోధాయ" అన్నట్లు తత్త్వజిజ్ఞాసువులైనవారికి శ్రీభాష్యకారసిద్ధాంతసారావగాహనంలో అత్యంతోపకారకం అవుతుంది అనడంలో సందేహం లేదు.

"విశయో విషయశ్చైవ పూర్వపక్షస్తథోత్తరమ్। ప్రయోజనం చ పఞ్చాఙ్గం శాస్త్రేఽధికరణం స్మృతమ్॥" అని సంశయము, విషయవాక్యము, పూర్వపక్షము, దానికి సిద్ధాంతిప్రత్యుత్తరము, ప్రయోజనము అనునవి అధికరణాంగములుగా చెప్పబడినవి.

మాధవాచార్యుడు - అధికరణాంగాలను మఱియొకవిధంగా పేర్కొన్నాడు. "తత్రైకైక మధికరణం పఞ్చావయవమ్- విషయః సన్దేహః, సఙ్గతిః పూర్వపక్షః సిద్ధాన్తశ్చేతి"- అని. దీనిలో ప్రయోజనానికి బదులు సంగతి పరిగ్రహించబడినది. అధికరణానికి సంగత్యాదులు పది అంగాలు అనికూడా అభియుక్తులు పేర్కొన్నారు.

సుఖబోధినిలో వ్యాఖ్యాత ప్రతిఅధికరణంలోను సూత్రాలకు ప్రతిపదార్థాన్ని వివరించడంతోబాటు అధికరణాంగాలైన సంగతి, విషయవాక్యాదులను ఉపశీర్షికలతో నిర్దేశించి విశదీకరించడం అధ్యాయకులకు సౌకర్యావహంగా ఉన్నది. ప్రమాణవాక్యాలు మొదలైనవాటిని ఉట్టంకించిన తావులలో వాటిని తేటతెలుగులో అనువదించి సమన్వయించడం అనాయాసంగా తాత్పర్యాన్ని గ్రహించడంలో తోడ్పడుతున్నది. మూడవ

అధ్యాయమైన సాధనాధ్యాయంలో బ్రహ్మప్రాప్తికి సాధనాలైన ఉపాసనముల స్వరూపం సాంగంగా విచారించ బడింది. తదుపరి, నాల్గవది ఫలాధ్యాయం. దీనిలో క్రమంగా కర్మనిర్ధరణము, ఉత్క్రమణ స్వరూపము, అర్చిరాదిగతి, పరమపురుషార్థమైన బ్రహ్మప్రాప్తి నిరూపించబడ్డాయి. ఇందులో మొదటిదైన ఆవృత్తిపాదంలో ఫలరూపాలైన కర్మాశ్లేషవినాశాలకంటె ముందు అసకృదావృత్తి, ఆత్మత్వోపాసనం, ప్రతీకోపాసనప్రకారం, ఉపాసనానుష్ఠానప్రకారం మొదలైన కొన్ని ఉపాసనసంబంధములైన అంశాలనుకూడా చర్చించడం జరిగింది. ఇక్కడ ఒక ఆశంక కలుగుతుంది. – వెనుక సాధనాధ్యాయంలోనే, ఈ ఉపాసనవిధివిషయాలనన్నింటినీ చర్చించవలసియుండగా, ఫలస్వరూపాన్ని వివరించే నాల్గవ అధ్యాయంలో మఱల వాటిని చర్చించడం యుక్తమేనా? అని. వ్యాఖ్యాత దీనికి చక్కనైన సమాధానాన్ని చూపినారు. శ్రీమద్వేదాంతదేశికుల అధికరణసారావళిలోని "సూక్తా ప్రాగేవ విద్యా" ఇత్యాది శ్రీసూక్తిని ప్రమాణంగా ఇక్కడ ఉదాహరించారు.

1. మోక్షమునకు భక్తికంటే వేఱైన ఉపాయము లేదు.
2. బ్రహ్మోపాసనమువలన ముక్తి తప్పక లభిస్తుంది.
3. ప్రారబ్ధానుభవం పూర్తి అయిన తరువాత వెంటనే మోక్షప్రాప్తి కలుగుతుంది.
4. భక్తిరూపోపాసనసమయంలోకూడా ముక్తియందువలెనే ఆనందం కలుగుతుంది– అనే అంశాలు ఇంతకుపూర్వం వివరింపబడలేదు. ఫలసిద్ధికి సంబంధించిన ఈ విద్యాస్వరూపశోధకవిషయాలను ఈ అధ్యాయంలో పేర్కొనడంలోనున్న ఔచిత్యాన్ని వ్యాఖ్యాత విశదపఱచడం ప్రశస్యతరం.

తదధిగమాధికరణంలో సూత్రకారుని "ఉత్తరపూర్వాఘ" శబ్దప్రయోగంలో ఉత్తరశబ్దానికి పూర్వనిపాతం రావడానికి అభ్యర్హితత్వమే హేతువని సోదాహరణంగా నిరూపించారు. మఱియు, ఉత్తర పూర్వాఘముల అశ్లేషవినాశాలను చక్కగా తేటపఱచి, ఇవి ఎప్పుడు కలుగుతాయి అనే ప్రశ్నకు "క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే" అనే ఛాందోగ్యశ్రుతిని అనుసరించి ఉపాసనం దర్శనసమానాకారమైన అనుభవరూపాన్ని పొందిన తరువాతనే కలుగుతాయని సప్రమాణంగా వివరించడం జరిగింది. ఈ ఘట్టంలో శ్రుతప్రకాశికాకారులు ప్రసాదించిన సంగతి అనుసంధేయం. వెనుకటి అధికరణంలో శరీరపాతం అయిన తరువాత కర్మక్షయం కలుగుతుందని చెప్పబడింది. ఇక్కడ ఉపాసనారంభంలోనే కర్మప్రహాణం చెప్పబడుతోంది– విరుద్ధంగా నున్న వీటిని సమన్వయించుకోవడం ఎలా అని ఆశంకించుకొని – ఉపాసనారంభము, సమాప్తికూడా భగవానునికి ప్రీతివిశేషాన్ని కలిగిస్తాయి గనుక, రెండు అధికరణాలకు విరోధమేమీ లేదు– ఎలాగంటే ఉపాసకుడు ఉపాసనాన్ని చేపట్టినందువలన ప్రీతుడైన పరమాత్మ "అతడి ఉపాసనం పూర్తికాగానే వీని అపరాధములను క్షమిస్తాను"అని భావిస్తాడు. పూర్తి అయినవెంటనే క్షమాసంకల్పం చేస్తాడు. అంటే పాపనిర్ధరణం చేసి ముక్తిని ప్రసాదిస్తాడు. కాబట్టి అధికరణార్థములు రెండును సుసంగతములే" అని.

సంకల్పాధికరణంలో (4-4-4)– అష్టగుణావిర్భావాన్ని పొందిన ముక్తపురుషుడు స్వసంకల్పము చేతనే పితృలోకాద్యనుభవాలను పొందుతాడని "స యది పితృకామో భవతి" ఇత్యాదిశ్రుతి ప్రామాణ్యాన్ని ప్రదర్శించి, అతడు స్వాధీనమైన అనుభవం కలవాడని, అందుకు ప్రయత్నాంతరసాపేక్షత్వం లేదని

భాష్యకారహృదయం సుఖబోధినిలో అతిసరళంగా వివరింపబడింది. అలాగే, "అత ఏవ చానన్యాధిపతిః" (బ్ర.సూ. 4-4-9)అనే సూత్రంలో ముఖ్యమైన ఇంకొకఅంశం ముచ్చటించబడింది. అనన్యాధిపతి అంటే స్వాభావికశేషియైన పరమపురుషుడు తప్ప ముక్తుడికి వేరొక శాసకుడు లేడని- భాష్యకారహృదయ-ప్రకాశికయైన శ్రుతప్రకాశికలో నిరూపించబడినట్లు సుఖబోధినిలో చక్కగా ఆవిష్కృతమైంది. అంటే సత్యసంకల్పత్వాదిగుణవిశిష్టుడైన ముక్తచేతనుడు తనకుతానుగాని, జగత్కారణభూతుడైన శ్రీమన్నారాయణుని కంటె వేఱైన మఱియొకచేతనుడుగాని నియామకుడుగా లేనివాడని, ఆయనకు మాత్రమే అధీనుడై యుండువాడని తాత్పర్యం. "అనన్యాధిపతిః" అనే సమాసపదానికి "అవిద్యమానః అన్యః అధిపతిః యస్య సః" అని విగ్రహం. అన్యశబ్దం "సర్వస్య వశీ, సర్వస్యేశానః", "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి" "ఏష- హ్యేవానందయతి" - ఇత్యాది శ్రుతిశతప్రామాణ్యంవలన పరమపురుషునికంటె భిన్నమైనవాడు అనే అర్థంలో పర్యవసిస్తుంది. అందువల్ల పరమాత్మేతరుడైన అధిపతి లేనివాడు - అనే అర్థాన్ని గ్రహించాలని సంప్రదాయం.

ఈ పదానికి తన(ముక్తుడు)కంటె వేఱైన అధిపతి లేనివాడని, అనగా, స్వతంత్రుడు ఇతరానపేక్షమైన సంకల్పసిద్ధి గలవాడు అని అర్థం చెప్పవచ్చుకదా! అని శంక కలగవచ్చు. ఆ పక్షంలో "అనధిపతిః" (అవిద్యమానః అధిపతిః యస్య సః) అధిపతి లేనివాడు అని అన్యశబ్దం లేకుండానే ప్రయోగించవచ్చు. కాని సూత్రకారుడు అన్యశబ్దాన్ని చేర్చడాన్నిబట్టి అన్యశబ్దానికి పైవిధంగా అర్థాన్ని గ్రహించాలి. అటుపైన ఇంకొక ఆక్షేపం- "అనధిపతిః" అనేది నఞ్‌తత్పురుషంకూడా కావచ్చు. ఆపక్షంలో అధిపతికానివాడు అంటే సదా ఇతరులకు వశమైనవాడు = విధేయుడు అనే అపార్థం వస్తుంది. దాన్ని వారించడంకోసం, అది బహువ్రీహి అని తెలియడంకోసం అన్యశబ్దం చేర్చబడింది. దాన్ని చేర్చితే వేఱొకరికి తాను విధేయుడు కానివాడని వివక్షితార్థం వస్తుంది. కనుక, అన్యశబ్దం స్వభిన్నమైన అనే అర్థాన్ని చెబుతుందిగాని, బ్రహ్మభిన్న మైన అనే అర్థాన్ని గ్రహించడం యుక్తంకాదుగదా! అని. దీనికి సమాధానమేమంటే- అన్యశబ్దాన్ని చేర్చినప్పటికీ, అది బహువ్రీహిసమాసమే అని నిర్ధారించటానికి వీలు లేదు. అప్పుడుకూడా "అన్యేషాం అధిపతిః అన్యాధిపతిః, న అన్యాధిపతిః అనన్యాధిపతిః" అని తత్పురుషసమాసం ఏర్పడే అవకాశం ఉన్నది. ఆ పక్షంలో ఇతరులకు అధిపతి కానివాడు అనిమాత్రమే అర్థం వస్తుంది. ఈ అర్థం అన్యశబ్దాన్ని చేర్చకపోయినా "అనధిపతిః" అనే నఞ్‌తత్పురుషసమాసంచేతనే లభ్యం. కాబట్టి అన్యశబ్దప్రయోగసామర్థ్యం చేత. శ్రుతిప్రామాణ్య బలంవల్ల అన్యశబ్దానికి పరమాత్మభిన్నుడైన అధిపతి అని అర్థం చెప్పడమే సమంజసమని సంప్రదాయం అని శ్రుతప్రకాశికాకారులు వివరించారు. కావ్యాదిసాహిత్యంలోకూడా ఇటువంటి సమాసాలు పైన చూపిన అర్థంలోనే ప్రయోగించబడడం గమనించవచ్చు.

1. "అనన్యదేవత్వమియం క్షమా చ...." - శ్రీరామా.సుం.28.12. అనన్యదేవత్వమ్= పతినిమాత్రమే దైవముగా కలిగియుండుట.

2. "స వేలావప్ర...అనన్యశాసనాముర్వీమ్..." రఘు.1-30. - అనన్యశాసనామ్= భూమి

దిలీపుడు తప్ప ఇతరులెవరును శాసకులుగా లేనిది.

3. “ప్రసాధితస్యాస్య... అనన్యకాన్తాహ్యరసీతరా సా” –శిశు. 3.12 – లక్ష్మి శ్రీహరికితప్ప వేఱెవరికీ కాంతురాలు కాదని భావం.

4. “న ధర్మనిష్ఠోస్మి... అనన్యగతిశ్శరణ్య!...” స్తో.ర. 22. – అనన్యగతిః= భగవచ్చరణారవిందములు తప్ప వేఱొక ఉపాయం లేనివాడు. “ఉన్నైవిట్టొన్నుమాÂÂకిఱ్కిన్ఱిలేన్” (తి.వా.మొ. 5-7-1)– “ఎన్గిఅపడియే ఉన్నైయొఱియ చ్చెల్లాతవనెన్నుతల్” అని పెరియవాచ్చాన్‌పిళ్ళైగళ్ దీనిని వివరిస్తారు.

5. “భగవన్నారాయణ...అనన్యశరణ శ్శరణమహం ప్రపద్యే”– శరణాగతిగద్యం. అనన్యశరణః (పురుషకారభూతురాలైన) శ్రీదేవితప్ప వేఱొక రక్షకుడు లేనివాడను.

అతి విపులము, మహోన్నతము అయిన ఉడైయవరుల శ్రీసూక్తిసముదాయాన్ని కొండను అద్దంలో చూపించినట్లు సుఖబోధినీవ్యాఖ్యాకారులు లలితసుగ్రహంగా జిజ్ఞాసువులకు అందించినారు. పరమపురుషార్థ స్వరూపాన్ని హస్తగతం చేసినందుకు ఆంధ్రవ్యాఖ్యాతలైన శ్రీ. ఉ.వే. శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్యస్వామి వారికి ప్రపన్నజనత కార్తజ్ఞ్యం ప్రకటించవలసినదే. దాసునిపై శ్రీనివాసాచార్యస్వామివారికి ఎనలేని వాత్సల్యాభిమానాలు. వారి ఆత్మీయబంధువర్గంలో వాడిని కావడం దాసుడి భాగ్యవిశేషం. మా ఆచార్యులు మహామహోపాధ్యాయేత్యాది శ్రీ. ఉ.వే. శ్రీమాన్ రఘునాథాచార్యస్వామివారికి వీరు అత్యంతప్రీతిపాత్రులు. ఆచార్యులవారి శ్రీభాష్యం వ్యాఖ్య చివరి అయిదుసంపుటాలు వీరి పూర్తి సహకారంతోనే వెలువరింపబడ్డాయి. ఆర్తిగల ప్రపన్నులకు అపేక్షిత సంప్రదాయగ్రంథకాలక్షేపాలను నిరంతరం కటాక్షిస్తూ సంప్రదాయ-ప్రచారప్రవణులైన శ్రీనివాసాచార్యస్వామివారి లేఖినినుండి ఈ రీతిగా శ్రీవైష్ణవసంప్రదాయ ఆంధ్రవాఙ్మయజగత్తును సుసమృద్ధం చేసే మరెన్నో గ్రంథాలు వెలువడాలని ఆకాంక్షిస్తున్నాను.

నెల్లూరు.
8.8.2020

దాసోహాలతో
భాగవత విధేయుడు
**కందాళ లక్ష్మీనారాయణ**

Panditaratna, Sastraratnakara,
Nyaya Vidyapraveena, Vidyavaridhi,
Visistadvaita Vedanta Acharya
Prof. P.T.G.Y.SAMPATHKUMARA CHARYULU

Professor, & Head, Dept. of Nyaya
NATIONAL SANSKRIT UNIVERSITY
TIRUPATI - 517 507 (A.P.)
email - ptgysk@gmail.com
Mobile : 95022 15682

అస్మద్గురుభ్యో నమః శ్రీమతే రామానుజాయ నమః

## మోదః ప్రమోద ఆనందః

శ్రీవేంకటాచలాధీశం శ్రియాఽధ్యాసితవక్షసమ్ ।
శ్రితచేతనమందారం శ్రీనివాసమహం భజే ॥
పుణ్యాంభోజవికాసాయ పాపధ్వాన్తక్షయాయ చ ।
శ్రీమానావిరభూద్ భూమౌ రామానుజదివాకరః ॥



పారాశర్యుడైన వ్యాసమహర్షి రచించిన బ్రహ్మసూత్రములు శారీరకమీమాంసాశాస్త్రముగ ప్రసిద్ధములు. ఇందు సమన్వయ - అవిరోధ -సాధన -ఫలాధ్యాయములని 4 అధ్యాయములు, 16 పాదములు, 156 అధికరణములు, 545 సూత్రములు కలవు. దానికి భగవద్రామానుజులు అనుగ్రహించిన భాష్యము శారదాదేవిచే ప్రశంసించబడి, శ్రీభాష్యమని నామకరణము చేయుబడినది. రామానుజులు సరస్వతీదేవిచే శ్రీభాష్యకారులుగా సత్కరించబడిరి.

అందు ప్రథమాధ్యాయమున జగత్కారణత్వబోధకములయిన వేదాంతవాక్యములన్నియును బ్రహ్మమునందు సమన్వయింపబడినవి. ద్వితీయాధ్యాయమున స్పష్టాస్పష్టజీవలింగకములయిన జగత్కారణత్వప్రతిపాదకశ్రుతివాక్యములకు బ్రహ్మమునందు విరోధము పరిహరింపబడినది. తృతీయాధ్యాయమున బ్రహ్మప్రాప్తిసాధకములగు ఉపాసనారూపములయిన బ్రహ్మవిద్యలు ప్రతిపాదింపబడినవి. నాలుగవ అధ్యాయమున బ్రహ్మోపాసకునికి ఫలముగా లభించెడి ముక్తిరూపమయిన బ్రహ్మానుభవము, ముక్తైశ్వర్యములు ముక్తపురుషుని భోగము వివరింపబడినవి.

శ్రీభాష్యమునకు ఆధునికులయిన విద్వాంసులు ఉ.వే. శ్రీమాన్ పురిశై నడాదూర్ శ్రీభాష్యసింహాసనం కృష్ణమాచార్యర్ స్వామివారిచే సుఖబోధినీయను ద్రవిడవ్యాఖ్య రచింపబడినది. వీరు అహోబిల మఠమున ఆస్థానవిద్వాంసులుగా సుప్రసిద్ధులు. నృసింహప్రియ సంపాదకులు. శ్రీభాష్యామృతవర్షి- దేశికదర్శన-

చూడామణి ఇత్యాది బిరుదసత్కృతులు. ఇందు శ్రుతప్రకాశికానుగుణముగా అధ్యాయ-పాద-అధికరణ-సంగతులు విపులముగ వివరింపబడినవి. శ్రీవాత్స్యవరదాచార్యుల తత్త్వసారము, వేదాంతదేశికుల అధికరణసారావళి, న్యాయసిద్ధాంజనము, రహస్యత్రయసారము పరమపదసోపానము, కపిస్థలం దేశికాచార్యులవారి శారీరకాధికరణరత్నమాల మున్నగు గ్రంథములు ఉట్టంకింపబడినవి. సందర్భానుగుణముగ ప్రపన్నజనకూటస్థులయిన శ్రీశఠకోపసూరుల తిరువాయ్మొళి దివ్యప్రబంధము నుండియు మరణమానాల్ వైగున్దం తరుమ్ మున్నగు ప్రామాణిక శ్రీసూక్తులుగూడ ఉల్లేఖించబడినవి. అర్వాచీన-విద్వాంసుల ఇతర వ్యాఖ్యానగ్రంథములుకూడా ఉపయోగింపబడినవి. వానిలో ఇంజిమేడు శ్రీమదళకియ శింగర్ రచించిన సారబోధినీ అను రహస్యత్రయసారవ్యాఖ్య, మహామహోపాధ్యాయ తిరుప్పుట్కుళిస్వామి వారి రత్నపేటికాయను న్యాయసిద్ధాంజనవ్యాఖ్య మున్నగునవి ఉల్లేఖార్హములు.

నాల్గవ అధ్యాయమున ఫలాధ్యాయమునందు ఆవృత్తి-ఉత్క్రాన్తి-గతి-ముక్తిపాదములను 4 పాదములు, 33 అధికరణములు, 75 సూత్రములు కలవు. మొదటిదగు ఆవృత్తిపాదమున ప్రపన్నునికి శరీరావసానమువరకు అనువర్తించు పుణ్యపాపరూపమగు కర్మ దేహత్యాగానంతరము అంటకుండుట నశించుట అనెడి అశ్లేషవినాశములు విద్యాఫలముగా చెప్పబడినవి. రెండవదైన ఉత్క్రాన్తిపాదమున అర్చిరాదిమార్గమున బయలుదేరు ప్రపన్నునికి సుషుమ్నానాడినుండి బ్రహ్మరంధ్రముద్వారా ఉత్క్రమణము విద్యాఫలముగా చెప్పబడినది. మూడవదగు గతిపాదమున ఛాందోగ్య-బృహదారణ్యక-కౌషీతకీ ఉపనిషత్తుల యందు చెప్పబడిన అర్చిరాదిమార్గము వివరించబడినది. అర్చిరాదిమార్గమున ముక్తినొందెడు ప్రపన్నుని పయనము శ్రీవాత్స్య వరదాచార్యులనుగ్రహించిన సత్సంగాద్భవ, ముక్తోఽర్చిర్దినపూర్వపక్ష మొదలగు పరమార్థ శ్లోకద్వయము నిత్యానుసంధానముగా నిర్ణయించబడినది. బ్రహ్మవిదుడు బుద్ధిపూర్వకముగ చేయని పుణ్యపాపములు తామరాకుమీద నీటిబిందువువలె అంటనివిగా ఉండునని ఛాందోగ్యోపనిషత్తునందు 4,8 ప్రపాఠకములందు చెప్పబడిన విషయము ఇందు ప్రతిపాదింపబడినది. కౌషీతకియందు అర్చిరాదిమార్గము దేవయానముగా పిలువడగానది. ప్రపన్నుడు ప్రారబ్ధకర్మావసానమున దేహత్యాగముతో పాటు సుకృత-దుష్కృతములనుగూడ విడిచిపోవును. "పంచమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి" అని బృహదారణ్యకమున పంచాగ్నివిద్యలో చెప్పబడినట్లు ద్యు-పర్జన్య-పృథ్వీ-పురుష-యోషిత్తులనబడు అయిదు అగ్నులయందు శ్రద్ధా-సోమ-వృష్టి-అన్న-రేతస్సులతో చేరి జనించు ప్రత్యగాత్మను బ్రహ్మాత్మకునిగా ఉపాసించువారు అర్చిరభిమానదేవతను పొందుదురని చెప్పబడినది.

అర్చిరాదిమార్గమున "స ఏనాన్ బ్రహ్మ గమయతి" అని బ్రహ్మోపాసకుని విద్యుల్లోకమునుండి పరమపదమును చేర్చునట్టి పరబ్రహ్మమనస్సంజాతుడగు అమానవవైద్యుతపురుషుడు నిత్యసూరిగణములోని వానిగా ప్రతిపాదించుచు, దానికాధారముగ పరమపదసోపానమను వేదాంతదేశికగ్రంథము ఉట్టంకించబడినది. అర్చిరాదిగమనము ఛాందోగ్య-బృహదారణ్యక-కౌషీతకీ ఉపనిషత్తులలో వేరువేరు క్రమమున చెప్పబడినను, ఒకటేనని సిద్ధాంతీకరింపబడినది. ఈ క్రమమును సమర్థించుచు శ్రీవాత్స్యవరదాచార్యులవారు అనుగ్రహించిన తత్త్వసారములోని "అర్చిరహః" మున్నగు 102వ శ్లోకము ఉదహరింపబడినది. అట్లే వైద్యుతపురుషునకు అమానవుడు బ్రహ్మమానసుడు అను పేర్లుగలవని

అధికరణసారావళియందలి "యచ్ఛేక్తో మనసాఖ్యా" మున్నగు 505వ శ్లోకము ఉల్లేఖించబడినది. ప్రపన్నుడు దేహత్యాగము తరువాత అగ్ని, పగలు, శుక్లపక్షము, ఉత్తరాయణము, సంవత్సరము, వాయు–సూర్య–చంద్ర–విద్యుత్–వరుణ–ఇంద్ర–ప్రజాపతిలోకములను పన్నెండింటిని ఆయా లోకాధిపతులయిన ఆతివాహికులచే దాటింపబడి, పరంబ్రహ్మముయొక్క మనసునుండి ఉత్పన్నుడయిన అమానవుడగు వైద్యుతపురుషునిచేత పదమూడవదగు పరమపదలోకమునకు జేర్చబడును. విరజాస్నానముతో అపహతపాప్మత్వాది అష్టగుణావిర్భావముగలిగి, ప్రకృతిసంబంధము తొలగి ముక్తుడగునని మూడవ పాదమున వివరింపబడినది. నాల్గవదగు ముక్తిపాదమున బ్రహ్మోపాసకుడగు ప్రపన్నుడు శరీరావసానమున పొందు ఫలరూపమగు ముక్తి, జగద్వ్యాపారము తప్ప మిగిలిన పరమపద వైభవము, బ్రహ్మసారూప్యాది సమస్తముక్తైశ్వర్యము, బ్రహ్మానందానుభవము, అపునరావృత్తియు ప్రతిపాదింపబడినవి.

సుఖబోధినీయను ఈ ద్రవిడవ్యాఖ్యను ఉ.వే.శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్యస్వామివారు అనువదించి, భగవద్భాష్యకారకైంకర్యముతో పాటు ఆంధ్రశ్రీవైష్ణవలోకమునకు అపూర్వమైన అనితర–సాధ్యమయిన మహోపకారమును గావించిరి. వీరి అనువాదము అన్యూనాతిరిక్తముగా మూలానుగుణము, పరమప్రామాణికము, అధ్యయనపరులకు అత్యంత ఉపకారకమును అయినది. వీరు ఆంధ్రదేశమున చిరకీర్తిని గడించిన సుప్రసిద్ధవిద్వాంసులయిన ఉ.వే. శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి అంతేవాసులు. వారివద్ద శ్రీభాష్య–భగవద్విషయములను అధికరించినవారు. మహా మహోపాధ్యాయ–కవిశాబ్దికకేసరి– భారతరాష్ట్రపతి పురస్కారసభాజితులయిన ఉ.వే. శ్రీమాన్ శ్రీరంగం న.చ. రఘునాథాచార్యస్వామివారిచేత సుశిక్షితులు, వారి విశేషానుగ్రహమునకు పాత్రులయినవారు. వీరు అనువదించిన రెండవ అధ్యాయమును 2016లో అహోబిలమఠము హైద్రాబాదువారిచేదను, మూడవ అధ్యాయము 2018లో పరమహంస పరివ్రాజక ఉభయవేదాంత ప్రవర్తకాచార్యులయిన శ్రీశ్రీశ్రీ రంగరామానుజజీయర్ స్వామివారిచే ఉపనిషత్ సిద్ధాంత ఆచార్యపీఠము, కాకినాడనుండి ముద్రింపబడి లోకార్పణము గావించబడినది. ప్రస్తుతము నాల్గవ అధ్యాయమును కూడా అనువదించి, దాని ముద్రణావకాశమును ఆచార్యానుగ్రహరూపముగా మాకు అనుగ్రహించిరి. ఈ గ్రంథముద్రణమునకు సంకల్పించిన మాకు సహకరించిన యతీంద్రమతదీపికాగోష్ఠి భాగవతోత్తముల కైంకర్యముతో దీనిని ముద్రించుచున్నాము. ఈ సదవకాశమును వినియోగించుకొనిన భాగవతోత్తములందరకు స్వరూపానురూపమయిన ప్రణామములు సమర్పించి కృతజ్ఞతలను తెలుపుకొనుచున్నాము.

**పురిశైకృష్ణమాచార్యద్రావిడీం సుఖబోధినీమ్ ।**
**శ్రీభాష్యం శ్రీనివాసార్యోऽనువదత్యాంధ్రభాషయా ।**

ఇట్లు
భగవద్భాగవతాచార్యచరణరేణువు
యతిరాజ సంపత్కుమార రామానుజదాసుడు.



Prof. TATTA VIJAYARAGHAVA CHARYULU
Professor, & Head, Dept. of Agama
NATIONAL SANSKRIT UNIVERSITY
TIRUPATI - 517 507 (A.P.)
email:- proftvracharyulu@gmail.com
Mobile : 94935648815

శ్రీమతే రామానుజాయ నమః

విశిష్టాద్వైతము - శ్రీభాష్యము

సర్వవేదసమ్మతమైన శ్రీమన్నారాయణుని ముఖ్యతత్త్వమని, అనంతకల్యాణగుణియైన శేషియైన స్వామిని పొందుటకు ఉపాయములైన భక్తి, ప్రపత్తులు, సర్వసత్త్వాధికారుల సొత్తు. పరతత్త్వసేవనమే ఇహ,పర,ముక్తికి సాధనమని శ్రీరామానుజదర్శనసారము.

భగవద్రామానుజదర్శనమున నాయకమణి శ్రీభాష్యము. చిదచిదీశ్వరుల విశిష్టైక్యమే శ్రీభాష్య సిద్ధాంతము. సుదర్శనసూరిచేత “విశిష్టాద్వైతము అని పేర్కొనబడినది. “విశిష్టస్య అద్వైతమ్, విశిష్టయోః అద్వైతమ్” అని నిర్వచనములు.

“ద్వయోః భావః ద్వితా, ద్వితైవ ద్వైతమ్, న ద్వైతమ్ అద్వైతమ్” అని జీవబ్రహ్మములు వేరైనప్పటికిని, విడదీయుటకు వీలు లేని విధముగా ఒక్కటే అని విశిష్టాద్వైతము. చిదచిదీశ్వరుల విశిష్టైక్యమే విశిష్టాద్వైతము. కార్యకారణములకు అద్వైతము సంభవము. జీవజగద్బ్రహ్మములయిన చిదచిదీశ్వరులకు విశిష్టైక్యము సంభవము అన్నది శ్రీభాష్యసారము.

భగవద్రామానుజదర్శనప్రధానమయిన శ్రీభాష్యమునకు తమిళభాషయందున్న ‘సుఖబోధినీ’ వ్యాఖ్యను ఆంధ్రమునకు అనువదించిన స్వామి శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులవారు. నాలుగవ అధ్యాయమున శ్రీభాష్యతత్త్వామృతమును అందించిన వీరికి యోగక్షేమస్థైర్య ధైర్య విజయ అభయ ఆయురారోగ్యములను శ్రీనివాసుడనుగ్రహించాలని ప్రార్థిస్తున్నాను.

దాసుడు

**తట్టా విజయరాఘవాచార్యులు**

12-7-2020




శ్రీమతే రామానుజాయ నమః

## విశిష్టాద్వైతసిద్ధాన్తః వర్ధతామభివర్ధతామ్"



వసిష్ఠుని నప్తా (మునిమనుమడు) శక్తియొక్క పౌత్రుడు(మనుమడు) పరాశరునియొక్క పుత్రుడు శ్రీశుకుని తాత(తండ్రి)యగు శ్రీకృష్ణద్వైపాయనులు నాలుగు లక్షలశ్లోకములతో పదునెనిమిది పురాణములను- ఒకలక్షపాతికవేల శ్లోకములతో మహాభారతమును - బ్రహ్మసూత్రములను రచించిరి.

బ్రహ్మసూత్రములకు శంకర - భాస్కర1రామానుజ- మధ్వ -నింబార్క- శ్రీకంఠ-శ్రీపతి-వల్లభ-విజ్ఞానభిక్షు- బలదేవులు - వారివారిమతానుసారముగా వివిధభాష్యములను వ్రాసిరి.

వైఖానసపుంగవులైన శ్రీనివాసాచార్యమహి "లక్ష్మీవిశిష్టాద్వైతభాష్యం" వ్రాసిరి.

ఆదిశేషుల అంశతో అవతరించిన పతంజలివారు శబ్దశాస్త్రమునకు మహాభాష్యం రచించిరి. శ్రీరామానుజులుగా అవతరించి వేదాన్తసూత్రములకు భాష్యము రచించిరి. శ్రీసరస్వతీదేవి రామానుజవిరచితమైన భాష్యమునకు "శ్రీభాష్యం" అని నామకరణం చేసిరి. ఆదిశేషుల అంశతో అవతరించినమణవాళమహామునులుకూడా బ్రహ్మసూత్రములకు విశిష్టాద్వైతమతపరముగా భాష్యము వ్రాయబోవగా, శ్రీరామానుజులు మణవాళమహామునుల స్వప్నములోకనబడి బ్రహ్మసూత్రములకు విశిష్టాద్వైతమతపరముగా నేను వ్రాసితిని, నీవు ద్రవిడవేదమునకు సంబంధించి వ్రాయుము అని పలుకగా, మణవాళమహామునులు అట్లు చేసిరి.

ద్రావిడదేశమునకు చెందిన శ్రీ ఆసూరి కేశవసోమయాజి-కాంతిమతీదేవిల పుత్రరత్నము అయిన శ్రీరామానుజులు తన పరమాచార్యులైన శ్రీయామునాచార్యులవారికోరికమేరకు ప్రప్రథమముగా శ్రీవిశిష్టాద్వైతమత పరముగా "శ్రీబోధాయనకృతబ్రహ్మసూత్రభాష్యమును సంక్షేపించి "శ్రీమత్ శారీరకమీమాంసాభాష్యము"ను వ్రాసిరి. ఇది "శ్రీభాష్యం" అని పేరుప్రసిద్ధిచెందినది.

విశిష్టాద్వైతమతానుయాయులకు "శ్రీభాష్యం" ఉత్తమోత్తమమగు భాష్యము. ద్రవిడభాషలో వ్రాయబడిన తిరువాయ్‌మొళికి వ్రాయబడిన వ్యాఖ్యయే "శ్రీభగవద్విషయం". ఈ రెండింటిని కలిపి "ఉభయవేదాన్తములు" అని ప్రసిద్ధి. ఈ ఉభయవేదాన్తములను ఆచార్యముఖముగా సేవించినవారు పరిపూర్ణశ్రీవైష్ణవులుగా పిలువబడుదురు. అట్టివారు శ్రీవైష్ణవలోకములో అధికముగా గౌరవింపబడుదురు.

శ్రీసుదర్శనాచార్యులవారు శ్రీభాష్యమునకు శ్రుతప్రకాశికా అను గొప్ప టీకను వ్రాసిరి. పిమ్మట శ్రీవేదాన్తదేశికులవారు "తత్త్వటీకను వ్రాసిరి. శ్రీరంగరామానుజాచార్యులువారు, శ్రీనివాసాచార్యులువారుకూడా వ్యాఖ్యానములను రచించిరి. విశిష్టాద్వైతమున "వడగలై" సంప్రదాయమును శ్రీవేదాన్తదేశికులు ప్రవర్తింపజేయగా శ్రీలోకాచార్యులు "తెంగలై" సంప్రదాయమును ప్రవర్తింపచేసిరి.

శ్రీవేదాన్తదేశికులచే రచింపబడిన న్యాయసిద్ధాంజనము, తత్త్వముక్తాకలాపం- శతదూషణి- సేశ్వరమీమాంస

మొదలగు గ్రంథములు లోకప్రియములైనవి. శ్రీరామానుజగీతాభాష్యమునకు శ్రీవేదాన్తదేశికులు "తాత్పర్యచంద్రిక"యను టీకను వ్రాసిరి.

యతీంద్రమతదీపికా కర్తయగు శ్రీనివాసాచార్యులువారు శ్రీసంప్రదాయమునకు బహువాన్యులగు ఆచార్యులు కొందరు విశిష్టాద్వైతవాదులు తమపేరుతోకూడా "శ్రీనివాస" అని కవి వ్యవహరింతురు. అట్టివారిలో "కమలనయనః శ్రీనివాసః మొదలగువారు.

శ్రీసంప్రదాయపరులలో రంగరామానుజాచార్యులవారు శ్రీరామానుజసంప్రదాయముననుసరించి "ఉపనిషత్"లకు టీక వ్రాసిరి.

మేఘనాథారిసూరివారు "నయప్రకాశిక", "భాష్యభావబోధనం" అను గ్రంథములను వ్రాసిరి. వరదనారాయణభట్టారకులు "న్యాయసుదర్శనము", శ్రీసుదర్శనాచార్యులవారు "శ్రుతప్రకాశికా", వేదాన్తదేశికులవారు తత్త్వటీక, శ్రీరంగరామానుజులవారు "మూలభావప్రకాశికా" శ్రీభాష్యముపై కొందరు ప్రణీతలు కొన్ని టీకాటిప్పణులను వ్రాసిరి. పరాశరభట్టర్వారి తత్త్వరత్నాకరము", వరదాచార్యులవారి "ప్రమేయమాల" మేఘనాథారిసూరివారి "నయద్యుమణి" వరదనారాయణులవారి "ప్రజ్ఞాపరిత్రాణం" "ప్రపన్నపారిజాతం", "తత్త్వనిర్ణయం", నడాదూర్ అమ్మాళవారి "తత్త్వసారం", ఆత్రేయరామానుజులవారి "న్యాయకులిశం", వేదాన్తదేశికులవారి "శతదూషణీ" అప్పయ్యదీక్షితులవారి "నయమయూఖమాలిక" లోకాచార్యులవారి తత్త్వత్రయం మొదలగుగ్రంథములు విశిష్టాద్వైతమతప్రచారములుగా విలసిల్లినవి. విశిష్టాద్వైతవాదులు రెండుప్రకారములుగా కలరు. 1. సతిలకచక్రాంకులు, 2. తద్రహితులు. విచారింపగా "విశిష్టాద్వైతమతము" వేదాన్తదర్శనంలో పతాకమువలె భాసిల్లుచున్నది.

శ్రీరంగేశజయధ్వజులైన శ్రీ భగవద్రామానుజులు 1.శ్రీభాష్యం, 2. గీతాభాష్యం, 3. వేదార్థసంగ్రహం, 4. వేదాన్తదీపం, 5. వేదాన్తసారం, 6. నిత్యగ్రంథం, (దేవతారాధనక్రమం) 7. గద్యత్రయం(శ్రీరంగగద్య, శ్రీవైకుంఠగద్య,

బ్రహ్మసూత్రములు – వివిధభాష్యములు

| | భాష్యకర్త | కాలము | భాష్యనామం | సంప్రదాయం | వ్యాఖ్యాత సూత్రసంఖ్య | ప్రవర్తితమతం |
|---|---|---|---|---|---|---|
| 1. | శ్రీశంకరాచార్యులు | 6-9శతా | శారీరకభాష్యం | అద్వైతం | 555 | |
| 2. | శ్రీభాస్కరాచార్యులు | వి. 1100 | భాస్కరభాష్యం | భేదాభేదమతం | 547 | |
| 3. | శ్రీరామానుజాచార్యులు | వి. 1207 | శ్రీభాష్యం | విశిష్టాద్వైతము | 545 | శ్రీవైష్ణవమతం |
| 4. | శ్రీమధ్వాచార్యులు | వి. 1295 | పూర్ణప్రజ్ఞభాష్యం | ద్వైతమతం | 562 | వైష్ణవమతం |
| 5. | శ్రీనింబార్యాచార్యులు | వి. 1307 | వేదాన్తపారిజాత | ద్వైతాద్వైతమతం | 549 | వైఐష్ణవమతం |
| 6. | శ్రీకంఠాచార్యులు | వి. 1327 | శైవభాష్యం | శైవవిశిష్టాద్వైతం | 545 | శైవమతం |
| 7. | శ్రీపతి | వి. 1457 | శ్రీకరభాష్యం | వీరశైవవిశిష్టాద్వైతం | 545 | శైవమతం |
| 8. | శ్రీవల్లభాచార్యులు | వి. 1557 | అణుభాష్యం | శుద్ధాద్వైతం | 555 | వైష్ణవమతం |
| 9. | శ్రీవిజ్ఞానభిక్షువు | వి. 1657 | విజ్ఞానామృతభాష్యం | అవిభాగాద్వైతం | 556 | సాంఖ్యమతం |
| 10. | శ్రీబలదేవాచార్యులు | వి. 1772 | గోవిన్దభాష్యం | అచింత్యాభేదాభేద | 556 | వైష్ణవం |
| 11 | బ్రహ్మానందసరస్వతి | | వేదాన్తసూత్ర ముక్తావళీ | | | |
| 12. | ముక్తానందస్వామి | | బ్రహ్మసూత్ర భాష్యం | | | |

శరణాగతిగద్య) అను సప్తగ్రంథములను విరచించిరి.

వేదాన్తదర్శనంలో శ్రీభాష్యముతో సమమగు భాష్యము ఎచటను కానరాదు.

శ్రీవిశిష్టాద్వైతసిద్ధాంతమునకు "శ్రీరామానుజదర్శనం" అని శ్రీరంగనాథులే స్వయముగా నామకరణము చేసిరి. /వ్యాసపరాశరాదులు తమ ఉపబృంహణములచే స్థిరపరచబడిన పరమవైదిక సిద్ధాన్తమే "శ్రీవిశిష్టాద్వైతము." అట్టి మహర్షులతోబాటు భగవత్పారిషదాంశజులైన ద్వాదశసూరులు (పన్నిద్దరాళ్వారులు) ద్రవిడదేశములో యవతరించి నాలాయిరదివ్యప్రబంధములను తమిళభాషలో రచించి "విశిష్టాద్వైతసిద్ధాంతమును పలువిధముల అభివ్యక్తీకరించి స్థిరపరచిరి.

విశిష్టాద్వైతమతసిద్ధాంతమునకు మూలగ్రంథములైన శ్రీభాష్యాదులకు అనువాదగ్రంథములు ఇతరమతస్థులకు వలె విస్తారగ్రంథములు లేవు.

శ్రీభాష్యమునకు తెలుగులో మొట్టమొదటి అనువాదగ్రంథము సుమారు 70,80 సం॥లక్రితము "ఆంధ్రశ్రీభాష్యము"ను శ్రీ ఉ.వే.ప్ర. శ్రీమాన్ కందాళ శేషాచార్యస్వామివారు వ్రాసియున్నారు. ఇందులో కేవలము ఆంధ్రానువాదము తప్ప మూలగ్రంథము లేదు. దీనిని ఆధారముగా చేసికొని శ్రీ.ఉ.వే.ప్ర. పాలవంచ తిరుమల గుదిమెళ్ళ వేంకటలక్ష్మీనరసింహాచార్యస్వామివారు – తమ పుత్రరత్నమైన ప్రొఫెసర్ పి.టి.జి.వై. సంపత్కుమారాచార్యులవారి (తిరుపతి రాష్ట్రీయవిద్యాపీఠంలో న్యాయాచార్యులు)సహాయంతో వ్రాసిరి అని ఇటీవల తెలిసినది.

శ్రీమాన్ పి.టి.జి. లక్ష్మీనరసింహాచార్యస్వామివారు– విశ్వవిఖ్యాతయతిసార్వభౌములైన పరమహంస పరివ్రాజకాచార్యవర్యులైన – ఈ కలియుగంలో ప్రప్రథమముగా తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామియొక్క సన్నిధిలో సహస్రహోమకుండాత్మక శ్రీలక్ష్మీనారాయణమహాయజ్ఞ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి సహచరులైన న్యాయవేదాన్తవిద్వాన్ శ్రీ.ఉ.వే.ప్ర. తెలికిచర్ల కందాళై స్వామివారివద్ద ఉభయ వేదాన్తములను సేవించిరి.

శ్రీ.ఉ.వే.ప్ర శ్రీమాన్ సముద్రాలవేంకటరంగరామానుజాచార్యస్వామివారు (మా మేనమామగారు) లోగడ "వేదార్థసంగ్రహము" "గద్యత్రయము"లకు తెలుగులో సరళముగా అనువాదము చేసిరి. వారు "శ్రీభాష్యమును" కూడా తెలుగులో అనువదించవలెనని అభిలషించుచున్నాము.

"కవిశాబ్దికకేసరి" శ్రీ.ఉ.వే.ప్ర. న.చ.రఘునాథాచార్యస్వామివారు శ్రుతప్రకాశికకు కొంతభాగమును అనువదించిననట్లు తెలిసినది. తరువాత శ్రీ.ఉ.వే.ప్ర కందాళై రామానుజాచార్యస్వామివారు రఘునాథాచార్యస్వామివారి కోరికమేరకు "శ్రుతప్రకాశిక"కు అనువాదము చేయుచున్నట్లు తెలిసినది. మోదము– ప్రమోదము.

ప్రకృతమేమనగా "శ్రీభాష్యము"నకు తమిళభాషలో శ్రీ.ఉ.వే.ప్ర శ్రీమాన్ పురిశై నడాదూర్ శ్రీభాష్యసింహాసనం కృష్ణమాచార్యస్వామివారిచే వ్రాయబడిన "సుఖబోధినీ" అను వ్యాఖ్యను శ్రీ.ఉ.వే.ప్ర. శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్య స్వామివారు చతుర్థాధ్యాయమునకు తెలుగుభాషలో అనువదించి ఆంధ్రశ్రీవైష్ణవలోకమునకు మహోపకారము చేసిరి. అట్టి వీరికి స్వరూపానురూపముగా దాసోహములతో–

భగవద్భాగవతదాసానుదాసుడు
శ్రీమాన్ తిరుమలగుదిమెళ్ళ శ్రీమన్నారాయణాచార్యులు
అధ్యక్షుడు తిరుమలపీఠం
అనన్దాన్పిళ్ళై వంశజుడు.
(భద్రాచలం)
స్వస్తిశ్రీ శార్వరి శు॥4తీ శుక్రవారం పూర్వఫల్గునీ నక్షత్రం
హూణదివాంకము 24-7-2020.

శ్రీమతే రామానుజాయ నమః

# కృతజ్ఞతావిష్కరణము

## యతీన్ద్రమతదీపికాగోష్ఠి భాగవతోత్తములకు- విజ్ఞప్తి.



శ్రీవైష్ణవరత్న కోదూరు లక్ష్మణాచార్యులు

ఉ.వే.శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్యుల వారు నాకు పరిచయమై దాదాపు సంవత్సర కాలమైంది. వారు కాకినాడజీయరుస్వామివారి పత్రిక – "శరణ్య" ద్వారా సుపరిచితులు. శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులు (హైదరాబాదు), శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులు (వైజాగ్) – ఇలా ఒకే పేరుతో వీరు ఇద్దరా, లేక ఒకరా, అనే సందేహంలో శరణ్యవారికి ఫోన్ చేసి మాట్లాడినాను. ఇద్దరూ వేరు అని చెప్పగా, వారి ఫోనునంబర్లు తెలుపమనగా, వారి దగ్గరలేవు- తెలియదని చెప్పగా, అతిప్రయత్నం చేస్తే – దాసునితో సేవాకాలంలో అర్చిరాదిమార్గాన్ని ఉపదేశించుటకై- పరిచయమైన శ్రీభాష్యం జగన్నాథాచార్యులవారిద్వారా (విజయవాడ – అప్పట్లో అమెరికాలో ఉన్నారు) ఫోను నెంబర్లు సంపాదించినాను. వారితో మాట్లాడి – వారి రచనలు తెలుసుకొని ఆనందించాను.

శరణ్యలో ప్రచురించిన "అష్టశ్లోకి" వ్యాఖ్యానములు చూచి, మావద్ద లేని- పుస్తకములో కొన్ని- కొన్ని వ్యాఖ్యానశ్లోకములు వారినుండి- వాట్సప్ ద్వారా పంపించారు (వైజాగ్)స్వామివారు. శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులవారితో నిత్యమూ మాట్లాడుకుంటూనే – శ్రీభాష్యగ్రంథముపై- ప్రస్తావనవచ్చినప్పుడు దాసునితో వారు మా అన్నయ్య "సుఖబోధిని"వ్యాఖ్యకు ఆంధ్రానువాదము చేసియున్నారు. మొదటగా అహోబిలమఠంవారు ద్వితీయాధ్యాయాన్ని – ప్రచురించారు. ఆ తర్వాత – తృతీయాధ్యాయం – కాకినాడ జీయరుస్వామివారు ప్రచురించారు అని తెల్పిరి. – అహోబిలంవారి ముద్రణకాపీని మేము హైదరాబాదు అహోబిలమఠం నుండి తెచ్చికొని గ్రంథాన్ని పరామర్శించడం జరిగింది. తర్వాత వారితో సంప్రదించి కాకినాడవారిది కూడా కావాలంటే, వారే కాకినాడవారికి ఫోనుచేయగా- వారు పోస్టు ద్వారా పంపడం జరిగింది. దానిని కూడా పరిశీలించడం జరిగింది. చాలా అద్భుతంగా ఉన్నాయి. మిగిలిన అధ్యాయాలుకూడా పూర్తి చెయ్యచ్చుకదా – అని ప్రస్తావించాము.

అప్పట్లో Mixlr Appద్వారా ఉ.వే.శ్రీమాన్ కందాడై రామానుజాచార్యులస్వామిద్వారా - శ్రీభాష్యం కాలక్షేపం జరుగుచున్నది. ఆవిషయం వారికి తెలియపర్చి సుఖబోధినివ్యాఖ్య- చాలా విశదంగా ఉన్నది ఆంధ్రపాఠకులకు అత్యన్తము ఉపయోగకరంగా ఉంటుంది, మిగిలిన అధ్యాయాలు కూడా పూర్తి చెయ్యగలరని వారికి విన్నవించుకున్నాను. దానికి నేను- తగిన ఆర్థికసహాయాన్ని అందించగలనని అనిన నా విన్నపాన్ని మన్నించి జూన్ 5వ తేదీన 4వ అధ్యాయం పూర్తి అయి అచ్చువెయ్యటానికి సిద్ధం అయిందని- విషయాన్ని తెలియబర్చారు. మనము - ఏర్పాటు చేసుకున్న "యతీన్ద్రమతదీపిక గోష్ఠి" ద్వారా ఈ విషయాన్ని ప్రస్తావించటం జరిగింది. భాగవతోత్తములు- వారివారి విజ్ఞతలో కైంకర్యసంకల్పంతో ముందుకు వచ్చిరి. ప్రప్రథమముగా - దాసుడు Rs.10116/- కైంకర్యాన్ని ప్రకటించగా, మన గోష్ఠిలో భాగవతోత్తములు ఉ.వే. తత్త్వరత్నాకరులు నవజీవనవిద్వన్మణి శ్రీమాన్ తట్టా విజయరాఘవాచార్యులుస్వామి తిరుపతి, వారి తిరునక్షత్రసందర్భంగా Rs10,000/- కైంకర్యాన్ని ప్రకటించారు. వేదాంతదీపమును, గీతాభాష్యమును యతీంద్రమతగోష్ఠిలొ వాచిక కైంకర్యముతో ముందుకు నడిపిస్తున్న ఏకైకవ్యక్తి - శ్రీమాన్ తట్టా విజయరాఘవాచార్యులవారు అభినందనీయులు. మన గోష్ఠిలో పరమభాగవతోత్తములు శ్రీమదిత్యాది శ్రీమాన్ అనందాళ్వాన్‌బిళ్ళై- తిరుమలపీఠాధ్యక్షులు, భద్రాద్రివాసులు ఆధ్యాత్మకసేవావిభూషణ, విద్వద్వరేణ్య, పండితరాజ, శాస్త్రరత్నాకర ఇత్యాది ఉపాదిసమలంకృతులు శ్రీమద్విశిష్టాద్వైతసిద్ధాంతసంప్రదాయప్రవర్తకాచార్యులు, ఉభయవేదాన్తప్రవర్తకాచార్యులు శ్రీమద్భగవద్భాగవతాచార్యదివ్యభవ్యానుగ్రహలబ్ధప్రతిష్ఠులు. శ్రీమాన్ శ్రీమత్తిరుమలగుదిమెళ్ళ శ్రీమన్నారాయణాచార్యస్వామివారు శ్రీభాష్యగ్రంథప్రచురణ నిమిత్తము Rs10,116/- కైంకర్యాన్ని ప్రకటించి కృతకృత్యులైరి. అలాగే దాసునివద్ద దివ్యప్రబంధం అధ్యయనం చేసిన శిష్యబృందముద్వారా ఈ క్రింది భాగవతోత్తములు ఆచార్యకైంకర్యాన్ని ప్రకటించి ఆనందించిరి.

| | | |
|---|---|---|
| 1. శ్రీమతి రాపోలుసుధ- | Rs.11,116/- | అమెరికా |
| 2. శ్రీమతి గాదెరాజు లక్ష్మీశ్రీనివాసు దంపతులు | Rs.5000/ | అమెరికా |
| 3. శ్రీమతి తాతా అరుణ | Rs.5000/ | హైదరాబాద్ |
| 4. శ్రీమతి N.Ch.సుధాలక్ష్మీహరికృష్ణదంపతులు | Rs.4232/- | హైదరాబాద్ |
| 5. శ్రీమతి వేదాల జానకి సుందరరాజగోపాల్‌దంపతులు | Rs.3333/- | వైజాగ్ |
| 6. శ్రీమతి గంధంశేషారాణి ప్రకాశ్‌దంపతులు | Rs.2016/- | హైదరాబాద్ |
| 7. శ్రీమతి లీలారామానుజదాసి | Rs.2116/- | " |
| 8. కుమారి గుదిమెళ్ళ కమలకుమారిరాడానుజదాసి | Rs.2116/- | హైదరాబాద్ |
| 9. శ్రీమాన్ తులసి సుదర్శనాచార్యస్వామి | Rs.1116/- | నిజామాబాద్ |
| 10. శ్రీమాన్ శార్ఙ్గపాణిశ్యామసుందరాచార్యస్వామి | Rs.1116/- | నిజామాబాద్ |

11. కి.శే. గడ్డం లింగారెడ్డిగారు, పద్మావతిగారు లక్ష్మీవెంకటేశ్వర దేవస్థానం వ్యవస్థాపకులు

| | | |
|---|---|---|
| మామిడిపల్లిగ్రామం, ఆర్మూరు నిజామాబాద్ | Rs.5016 | |
| 12. శ్రీమాన్ పీసపాటి రంగాచార్యులు సారిక దంపతులు | Rs.3016/- | అమెరికా |
| 13. శ్రీమాన్ N.Ch. విష్ణుచక్రవర్తి, పల్లవి దంపతులు | Rs.1016/- | అమెరికా |
| 14. శ్రీమాన్ కారంచేటి రాజా రాఘవేంద్రప్రత్యూష దంపతులు | Rs.1016/- | అమెరికా |
| 15. శ్రీమాన్ చిలకమర్రి కృష్ణశ్రీనివాస్ | Rs.1016/- | హైదరాబాద్ |
| గోష్ఠిలోభాగవతోత్తములు | | |
| 16. శ్రీ. ఉ.వే భట్టర్ పెరుమాళ్లాచార్యస్వామి | Rs.5001/- | |
| 17. ఉ.వే. శ్రీమాన్ భట్టర్ వేణుగోపాలాచార్యస్వామి | Rs.5000/- | |
| 18. ఉ.వే. శ్రీమాన్ శిరిశినహళ్ వాణీశ్రీనివాస్ దంపతులు. | Rs.5000/- | |
| 19. ఉ.వే. శ్రీమాన్ బుర్రా శేషాచార్యులుగారు | Rs.3321/- | హైదరాబాద్ |
| 20. ఉ.వే. శ్రీమాన్ మరింగంటి తిరుమళిశై ఆళ్వారుస్వామి | Rs.3000/- | విజయవాడ |
| 21. ఉ.వే. శ్రీమాన్ వింజమూరి విజయకుమార్ స్వామి | Rs.3000/- | |
| 22. ఉ.వే. శ్రీమాన్ ఐ రామనరసింహంస్వామి | Rs.2116/- | వైజాగ్ |
| 23. ఉ.వే. శ్రీమాన్ పీసపాటి శేషాచార్యస్వామి | Rs.1116/- | వైజాగ్ |
| 24. శ్రీమాన్ దాసశేషు | Rs.1116/- | హైదరాబాద్ |
| 25. శ్రీమాన్ గోవర్ధనం వేణుగోపాలాచార్యస్వామి | Rs.1116/- | హైదరాబాద్ |
| 26. శ్రీమాన్ జి. శ్రీమన్నారాయణాచార్యస్వామి | Rs.1116/- | హైదరాబాద్ |
| 27. శ్రీమాన్ కిడాంబి విజయరంగాచార్యస్వామి | Rs.1116/- | హైదరాబాద్ |
| 28. శ్రీమాన్ N.Ch నరసింహాచార్యస్వామి | Rs.1116/- | హైదరాబాద్ |
| 29. శ్రీమాన్ అప్పన్‌కందాడై శ్రీనివాసాచార్యస్వామి | Rs.1111/- | హైదరాబాద్ |
| 30. శ్రీమాన్ తట్టా సుదర్శనాచార్యస్వామి | Rs.1116/- | ఏలూరు |
| 31. శ్రీమాన్ తట్టా శ్రీనివాసవరదాచార్యస్వామి | Rs.1116/- | కాకినాడ |
| 32 కొణికంటి మహేశ్వరిరామానుజదాసి. | Rs.1116/- | హైదరాబాద్ |
| 33 శ్రీమతి చక్రవర్తుల చూడామణిగారు | Rs.1001/- | ఖమ్మం |
| 34 శ్రీమతి సుగంధి రామానుజదాసి | Rs.516/- | చిత్తూరు |

Koduru Lakshmanacharyulu.jpeg

భాగవతోత్తములు శ్రీభాష్యగ్రంథప్రచురణకు ప్రోత్సహించి కైంకర్యాన్ని ఇచ్చి మమ్ములను శ్రీభాగవతగోష్ఠిని పరిపుష్టిచేసిన సర్వులకు సర్వదా కృతజ్ఞతాపూర్వక దాసానుదాసుడనై.

దాసుడు కోదూరు లక్ష్మణాచార్యులు

విశ్రాంతసంస్కృత అధ్యాపకులు.

**రామానుజార్యదివ్యాజ్ఞా వర్ధతామభివర్ధతామ్**

శ్రీమతే రామానుజాయ నమః
శ్రీమతే అప్పులార్యాయ నమః

# ముందుమాట.

మన భారతదేశం ఇతరదేశాలకంటె చాలా విశేషమైన దేశం. "ఆర్యావర్తః పుణ్యభూమిః" అని వ్యవహారం. మిగతావన్నీ భోగభూములు అని వ్యవహారం. మనదేశంలో చాలా మతాలు ఉన్నాయి. అవి అవైదికమతాలనీ, వైదికమతాలనీ రెండు వర్గాలుగా విభజించబడ్డాయి. చార్వాకులు, బౌద్ధులు, జైనులు మొదలైనవారు వేదాన్ని ప్రమాణంగా అంగీకరించరు గనుక ఆ మతాలు అవైదికమతాలు. ద్వైత, అద్వైత, విశిష్టాద్వైత మతాలు వైదికమతాలు.

శ్రీ ఆదిశంకరులు అద్వైతమతాన్ని స్థాపించేరు. శ్రీరామానుజులు విశిష్టాద్వైతమతాన్ని ప్రసిద్ధిలోకి తీసుకువచ్చేరు. శ్రీమధ్వాచార్యులు ద్వైతసిద్ధాంతాన్ని స్థాపించేరు. ఈ మూడు మతాచార్యులూ వ్యాసమహర్షి ప్రసాదించిన శారీరకసూత్రాలకి భాష్యములను ప్రసాదించేరు. వాటిలో శ్రీరామానుజులు ప్రసాదించిన భాష్యాన్ని శ్రీభాష్యం అని విశేషంగా చెప్పుకుంటారు. వాటిలో ఉపనిషత్తులలో ఉన్న వాక్యాలకి అర్థనిర్ణయం చెయ్యబడియున్నది.

ఉపనిషత్తులలో భేదాన్ని చెప్పే కొన్ని వాక్యాలున్నాయి. కొన్ని అభేదాన్ని చెప్తున్నాయి. శ్రీశంకర-భగవత్పాదులు అభేదాన్ని- అంటే జీవుడికీ ఈశ్వరుడికీ ఐక్యాన్ని చెప్పే వాక్యాలని ముఖ్యప్రమాణాలుగా తీసికొని భేదాన్ని చెప్పే వాక్యాలకి గౌణంగా అర్థాన్ని చెప్పేరు. శ్రీమధ్వాచార్యులవారు భేదవాక్యాలని ప్రమాణాలుగా తీసికొని అభేదశ్రుతులకి గౌణంగా అర్థం చెప్పేరు.

శ్రీభాష్యకారులకు ఉపనిషద్వాక్యాలన్నీ ముఖ్యమైనవే. వాటిలో ముఖ్యాముఖ్యత్వాన్ని చెప్పటానికి అవకాశమే లేదు, కనుక ప్రపంచానికీ, బ్రహ్మానికీ భేదమూ ఉన్నది, అభేదమూ ఉన్నది ఒకదానికొకటి వ్యతిరేకమైన భేదాభేదాలను శరీర-ఆత్మభావాన్ని చెప్పే ఘటకశ్రుతులను చేర్చి అర్థాన్ని సమన్వయ పరిచేరు. అంటే శరీరం వేరు, ఆత్మ వేరు, అనటంచేత భేదశ్రుతులకీ; శరీరము, ఆత్మ ఒకదానినొకటి విడిచి వేరుపడకుండా కలిసే ఉంటాయి గనుక, శరీరవాచి శబ్దం శరీరిపర్యంతము చెప్తుంది అన్న న్యాయంచేత ప్రపంచ,బ్రహ్మములకు అభేదమున్నందున అభేదశ్రుతులకీ కూడా ముఖ్యంగానే అర్థం చెప్పబడింది అని ప్రసాదించేరు.

శారీరకశాస్త్రాన్ని (జగచ్ఛరీరకః పరమాత్మా శారీరః, తస్యైష ఏవ శారీర ఆత్మా ఇతి శ్రుతేః తం కాయతి ప్రతిపాదయతీతి శారీరకం బాదరాయణప్రణీతం శాస్త్రమ్- జగత్తుని శరీరంగా గల పరమాత్మ శారీరుడు. అతడిని ప్రతిపాదించేశాస్త్రం శారీరకశాస్త్రం. బాదరాయణులు ప్రసాదించిన శాస్త్రం శారీరక శాస్త్రం అనబడుతున్నది) నాలుగు అధ్యాయాలుగా విభజించబడింది. వాటిలో మొదటి అధ్యాయం సమన్వయాధ్యాయం అని, రెండవ అధ్యాయాన్ని అవిరోధాధ్యాయం అనీ, మూడవ అధ్యాయం సాధనాధ్యాయం అనీ, నాలుగవ అధ్యాయం ఫలాధ్యాయం అనీ చెప్పటం పరిపాటి. శ్రీభాష్యానికి

శ్రుతప్రకాశిక అనే వ్యాఖ్యానం ముఖ్యమైనది. ఇంకా చాలామంది పెద్దలు సంస్కృతంలోనూ మణిప్రవాళం లోనూ భాష్యాన్ని అనుసరించి అధికరణాల సారార్థాలను వివరించియున్నారు. అవి అన్నీ సంస్కృతంలో మంచి పాండిత్యం ఉన్నవారికే సులువుగా తెలిసేవిధంగా ఉన్నాయి.

కొంతమట్టుకు సంస్కృతం అభ్యసించి శ్రీభాష్యంలో సాదించిన అర్థాలని తెలిసికొనవలెను అని ఆశపడే ఆస్తికులు తెలిసికొనటానికి శ్రీభాష్యం నాలుగవ అధ్యాయానికి "సుఖబోధిని" అనే వ్యాఖ్యానం శ్రీమాన్ పురిశై నడాదూర్ కృష్ణమాచార్యులవారు తమిళభాషలో వ్రాసియున్నారు.

వారు నాలుగవ అధ్యాయాన్ని మొదట వ్రాయటానికి కారణాన్ని వారు ఇలా చెప్పేరు – "మొదటి అధ్యాయంలో నాలుగు సూత్రాలవరకూ శ్రుతప్రకాశికతో తమిళభాషలో అనువదించబడింది. అంతేకాకుండా మొదటి మూడు అధ్యాయాలూ పెద్ద అధ్యాయాలు. వాటిని అచ్చువెయ్యటానికి లక్షల్లో ఖర్చు అవుతుంది. అందుచేతనూ, అందరూ కోరుకొనేది ఫలాన్నే గనుకనూ, శ్రీమద్రహస్యత్రయసారాన్ని కాలక్షేపం చేసినవారు నాలుగవ అధ్యాయంలో చెప్పబడిన అర్థాలని కొంతబాగా తెలిసికొనటానికి సాధ్యమని అంటూండటంచేతనూ నాలుగవ అధ్యాయానికి వ్యాఖ్యానం వ్రాయటానికి ఆరంభించేను."

దాసుడు శ్రీమాన్ కృష్ణమాచార్యులవారి సుఖబోధినీ వ్యాఖ్యానం తమిళంలోది చదవటం జరిగింది. దానిలో చాలా వివరంగా శ్రీభాష్యం శ్రుతప్రకాశిక, భావప్రకాశిక వ్యాఖ్యానాలను లెక్కలోకి తీసుకొంటూ వ్యాఖ్యానం సాగింది. చాలా చక్కని వ్యాఖ్యానం. ఆ సమయంలో దాసుడు శ్రీమాన్ శ్రీరంగం న.చ. రఘునాథాచార్యస్వామివారివద్ద ఉండి వారు శ్రుతప్రకాశికననుసరించి శ్రీభాష్యానికి వ్యాఖ్యానం తెలుగులో చెప్తూంటే దాసుడు వారికి వ్రాయసకారుడుగా ఉన్నాడు. అయితే, వారు ప్రథమాధ్యాయంలో జిజ్ఞాసాధికరణంవరకూ వ్యాఖ్యానం సాగించి తరువాత చివరి అధ్యాయమైన ఫలాధ్యాయానికి వ్యాఖ్యానం ప్రసాదించేరు. అందుచేత దాసుడు మధ్యనున్న 2,3 అధ్యాయాలకి పురిశైస్వామి వారి వ్యాఖ్యానాన్ని మన ఆంధ్రపాఠకులకు అందిస్తే దానివలన మొత్తం శ్రీభాష్యం దరిదాపుగా పూర్తిగా ఉండి బాగుంటుందని ఆ రెండు అధ్యాయాలనూ అనువదించి స్వామివారికి చూపటం జరిగింది. స్వామివారు వాటిని ఆమోదించేరు. తరువాత ఆ రెండు అధ్యాయాలూ అహోబిలమఠంవారూ, కాకినాడ రంగరామానుజజీయరువారి ఆశ్రమంవారూ ప్రచురించటం జరిగింది. తరువాత శ్రీమాన్ శ్రీమత్తిరుమలగుదిమెళ్ళ సంపత్కుమారాచార్యులవారు, శ్రీమాన్ కోడూరు లక్ష్మణాచార్యులవారూ వాటిని చూసి చాలా బాగుంది అని మంచి ఆదరణ చూపేరు. అంతేకాక శ్రీమాన్ కృష్ణమాచార్యులవారి సుఖబోధిని నాలుగవ అధ్యాయానికికూడా ఉన్నట్లైతే, దానినికూడా ఆంధ్రపాఠకులకి అందిస్తే బాగుంటుందని అన్నారు. మొదట్లో దాసుడివలన కొంత ఆలస్యం అయినా, తరువాత దానినికూడా అనువదించటం జరిగింది.

"సుఖబోధిని" అని వ్యాఖ్యానానికి పేరు పెట్టటానికి కారణం సులభంగా తెలిసికొనగలిగేటట్లు ఉండాలనే ఉద్దేశ్యంతో వ్యాఖ్యానం రచించబడటంవలన సుఖబోధిని అనే పేరు పెట్టేనంటారు శ్రీమాన్ కృష్ణమాచార్యస్వామివారు. నిజానికి వారి మాటలలో – సుఖదుఃఖధ్వంసః మోక్షః– సుఖాయ బోధః

సుఖబోధః ప్రయోజకత్వం చతుర్థ్యర్థః, తథా చ సుఖరూపమోక్షప్రయోజకీభూతశారీరకశాస్త్రవిషయక తత్త్వజ్ఞానసమ్పాదనాయ ఈ వ్యాఖ్యానం వ్రాయబడటంవలన దీనికి "సుఖబోధిని" అని పేరు పెట్టటం జరిగింది. "మోక్షాభిలాషస్య అనన్తస్థిరఫలబ్రహ్మజిజ్ఞాసా హి అనన్తరభావినీ" అనిన్నీ, "తాపత్రయాతురైః అమృతత్వాయ స ఏవ జిజ్ఞాస్యః" అనిన్నీ చెప్పబడియుండటంచేత ఈ శాస్త్రమే బ్రహ్మప్రాప్త్యర్థం చెయ్యబడింది. బ్రహ్మప్రాప్తి అంటేనే నిరతిశయమైన సుఖం.

నిరస్త–అతిశయాహ్లాదసుఖభావైకలక్షణా। భేషజం భగవత్ప్రాప్తిః ఏకాన్తాత్యన్తికీ మతా॥ (నిరస్తాః అతిశయాః యస్యాః సా నిరస్తాతిశయా. దానికంటెను ఉత్కృష్టావధి లేనిది అన్నమాట. ఆహ్లాద–సుఖభావైక–లక్షణా– ఆనందసుఖత్వమేవ లక్షణం యస్యాః– సిద్ధాంతంలో సుఖత్వం అనుకూలత్వరూపం గనుక, అది జ్ఞానేతరాలకిన్నీ ఉంటుంది గనుక దాన్ని వ్యావర్తించటానికి భగవదనుభవరూప భగవత్ప్రాప్తికి ఆనందరూపత్వం చెప్పటం అయింది. ఏకాంతా– ప్రయోజనాంతరాన్ని విషయీకరించనిదీ, ఆత్యన్తికీ– ఉత్తరావధి లేనిదీ, సర్వకాలమూ ఉండేదీ, అయిన, భగవత్ప్రాప్తిః– ఉభయవిభూతివిశిష్టభగవదనుభవం భేషజం మతా– సంసారవ్యాధికి ఔషధంగా నిశ్చయించబడినది) అని శ్రీవిష్ణుపురాణంలో చెప్పబడింది. శారీరకశాస్త్రంలో ఫలాధ్యాయంలోనే పరిపూర్ణబ్రహ్మానుభవరూపఫలాన్ని విశదంగా చెప్పి యుండటంచేత అదే నిరతిశయమైన సుఖంగనుక, దాన్నిని గురించిన తత్త్వజ్ఞానాన్ని స్పష్టంగా చెప్పటంచేత ఈ వ్యాఖ్యానానికి "సుఖబోధిని" అనే పేరు పెట్టటం జరిగింది.

వారి మాటలలో దీన్ని గురించి –

"చాలాకాలంగా కోరుకున్న విషయం– సదాచార్యసకాశంలో కాలక్షేపం చేస్తే, వారు ఏవిధంగా బోధిస్తారో అదేవిధంగా శ్రీభాష్యానికి ఒక వ్యాఖ్యానం తమిళభాషలో వ్రాయాలి అని చాలా కాలం నేను అనుకుంటూండేవాడిని. ఆ వ్యాఖ్యానంలో మిగత వ్యాఖ్యానాలలోనున్న విశేషార్థాలనికూడా చేర్చి, భాష్యానికి ఛాయావ్యాఖ్యానంవలె ఉండవలెను అని అనుకున్నాను. మహాప్రాజ్ఞులైన ఎందరో రచించేరు. ఇప్పుడూ ఉన్నారు. వారు తమిళంలో ఒక్క వ్యాఖ్యానాన్నికూడా ఎందుకు చెయ్యలేదు? వారే చెయ్యకుండా ఉన్నప్పుడు కించిద్జ్ఞుడనైన దాసుడిచేత చెయ్యటానికి వీలగునా? చేస్తే పెద్దలుసరిగా ఉన్నదని ఒప్పుకుంటారా? శ్రుతప్రకాశికాచార్యులు "భాష్యం చేత్ వ్యవృణోత్ స్వయం యతిపతి...." అని సాదించటమూ, "గంభీరే బ్రహ్మభాగే...." అని స్వామి దేశికులు సాదించినదీ బాగా అర్థమైనది గనుక వ్యాఖ్యానం వ్రాయటం అతిసాహసమైన కార్యమని మాటాడకుండా ఊరుకున్నాను. పైగా కాలక్షేప గ్రంథాన్ని దేశభాషలో వ్రాయటం పెద్దలకి కోపం తెప్పిస్తుందని అనుకున్నాను. శ్రీభాష్యానికి నాలుగు సూత్రాలు వరకూ శ్రుతప్రకాశికతో అనువాదం ఉండటమూ, వేదార్థసంగ్రహానికి తమిళంలో వ్యాఖ్యానం చెయ్యటం, వేదాంతదీపానికి తమిళంలోనూ, ఇంగ్లీషులోనూ వ్యాఖ్యానం చెయ్యటం పెద్దపెద్దవారే చేసేరు. వాటిని అప్పుడున్న పెద్దలు అందరూ సంతోషించేరే! అని తల్చుకొన్నప్పుడు కొంచెం ధైర్యం కలిగింది. ఈవిధంగా ఉన్న సందర్భంలోనే సులభంగా తెలిసికొనటానికి వీలుగా తమిళంలో ఒక వ్యాఖ్యానం వ్రాయమని అడిగేరు శరణ్యుడు వీరిద్వారా నియమించినట్లుగా ఉన్నదని భావించి వెంటనే

వ్రాయటం ఆరంభించి 1974లో చివరి మూడుపాదాలు వ్రాసి పూర్తి చేసేను. ఆ తరువాత, ఒకప్పుడు, దాసుడి పరమసుహృన్మణి సారసారజ్ఞ శిరోమణి తిరుక్కళ్ళం శ్రీ.ఉ.వే. నరసింహ రాఘవాచార్య స్వామి తిరువళ్ళూర్ వేంచేసేరు. వారికి దాసుడు రచించినదాన్ని చదివి వినిపించేను. "ఇది చాలా బాగా ఉన్నది. దీన్ని శ్రీనృసింహప్రియలో ప్రతిమాసం కొంచెం కొంచెంగా ప్రచురిద్దాం" అన్నారు. కాలక్షేపగ్రంథాలని చాలామంది చదివే పత్రికలో ప్రచురించటం యుక్తంగా కనబడదు వద్దు" అని విన్నవించేడు. ఆ తరువాత చాలా సంవత్సరాలు దొర్లేయి."–

ఇక ప్రకృతానికి వస్తే,

ఈ సుఖబోధినీవ్యాఖ్యానాన్ని తెలుగులోకి అనువదించటానికి ప్రీతితో అంగీకరించి అనుమతిని ప్రసాదించిన శ్రీమాన్ పురిశై జగన్నాథన్‌స్వామివారికి, ఇంకా సుఖబోధినీ ట్రస్టు అధికారులకు నా కృతజ్ఞతలను తెలుపుకుంటున్నాను. దాసుడి ఈ అనువాదానికి మొదటినుండీ కూడా ప్రోత్సాహకులుగా ఉంటూ వచ్చిన వారు శ్రీమాన్ ఒప్పిలి అప్పన్ వరదాచార్యస్వామి. వారి ప్రోత్సాహమే లేకపోతే ఈ అనువాదమే బయటికి వచ్చే ఉండేది కాదేమో. వారే అహోబిలమఠంవారికి దాసుడిని పరిచయం చేసి, ఈ శ్రీభాష్యసుఖబోధినీ ప్రచురణలకు నాంది పలికిన భాగవతోత్తములు. ఇక చెప్పుకోవలసిన మహనీయులు శ్రీశ్రీశ్రీ శ్రీవణ్ శఠకోప శ్రీరంగనాథయతీంద్ర మహాదేశికులు. నేను ఈ అనువాదాన్ని ప్రారంభించేముందు వారికి విన్నవించగా, తప్పకుండా చెయ్యండి దీనిని నలుగురికీ తప్పక తెలియచేసేటట్లు ప్రచురిద్దాం అని ప్రోత్సాహాన్ని కటాక్షించేరు. దాసుడు వారిని ఈ ప్రచురణకి మంగళాశాసనాలు కటాక్షించమని ప్రార్థిస్తే ప్రీతితో మంగళాశాసనాలు కటాక్షించి దాసుడిని ప్రోత్సహించేరు. ఇక శ్రీశ్రీశ్రీ పరమహంసపరివ్రాజకులు శ్రీమాన్ శ్రీరంగరామానుజజీయర్‌స్వామివారు దాసుడిని తమవాడిగా ఆదరించి ఈ శ్రీభాష్యానువాదానికి ప్రోత్సాహాన్ని కటాక్షిస్తూ, మంగళాశాసనం ప్రసాదించేరు. వారి అభిమానానికి శతధా కృతజ్ఞుడను. దాసుడి శ్రీభాష్యానువాదానికి వారి అమూల్యమైన పరిచయాన్ని అందించేరు శ్రీభాష్యంమీద అవిరళమైన కృషి చేసిన మిత్రులు శ్రీమాన్ సముద్రాల వెంకటరంగరామానుజాచార్యులవారు. వారికి దాసుడు కృతజ్ఞతలను తెలుపుకుంటున్నాడు. శ్రీమాన్ శ్రీ.న.చ.రఘునాథాచార్యులవారికి అత్యంతము ప్రీతిపాత్రులూ, విశిష్టాద్వైతసంప్రదాయ శాస్త్రగ్రంథాలని పుణికి పుచ్చుకొన్న మిత్రులు శ్రీమాన్ కందాడై రామానుజాచార్యులవారు. దాసుడి కృషిని పరిశీలించి భేష్ అంటూ వెన్ను తట్టి మంగగళాశాసనం చేసేరు. వారికి దాసుడు ఆజన్మమూ ఋణపడి యున్నాడు. శ్రీభాష్యపండితులూ, కాలక్షేపవేత్తలూ ఉ .వే.ప్ర. శ్రీమాన్ శిరిశినహళ్ వేంకటాచార్యస్వామివారు దాసుడిమీద చాలా అభిమానంతో ఈ అనువాదాని ఆమూలాగ్రం అనుభవించి తమ శుభాశంసనలని కటాక్షిస్తూ, మీరు ఇంకా ఇటువంటి ఉద్గ్రంథాలని మన తెలుగులోకి అనువదించి అందించాలని తమ శుభాకాంక్షను దాసుడికి కటాక్షించేరు. వారికి నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు. శ్రీమాన్ అప్పన్ కందాడై తేవప్పెరుమాళ్ స్వామివారు ప్రీతితో దాసుడి కృషిని పరిశీలించి ఆమోదించి, తమ అమూల్యమైన మంగళాశాసనాన్ని ప్రసాదించేరు. వారికి కృతజ్ఞతలు

తెలుపుకుంటున్నాడు. మా సోదరుడు శ్రీమత్తిరుమల కుంచపూడి శ్రీరంగాచార్యులైతే దాసుడి కృషిని చేసి ఉప్పొంగిపోయి తన అభిమానాన్ని శుభాశంసనగా అందించేడు. అతడిని శ్రీనివాసపెరుమాళ్ కటాక్షించి, ఆయురారోగ్యైశ్వర్యాలను ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. అదేవిధంగా, దాసుడి హితైషి, పండితమ్మన్యులు అయిన శ్రీమాన్ ఈయుణ్ణి రంగాచార్యస్వామివారు తమ శుభాశీస్సులను దాసుడిమీద వర్షింపజేసేరు. వారికి హృదయపూర్వకమైన కృతజ్ఞతావందనాలను సమర్పిస్తున్నాడు. మాకుటుంబసభ్యుడు, పండితుడు అయిన చిరంజీవి శ్రీమాన్ కందాళ లక్ష్మీనారాయణ, దాసుడి అనువాదకృషిని అనుభవించి ఆనందించి ఆ ఆనందాన్ని దాసుడిమీద ఉండే ప్రేమతో రంగరించి అభినందనలు తెలిపేడు. శ్రీనివాసుడు అతడికి సమస్త సన్మంగళాలనూ కల్పించాలని ప్రార్థిస్తున్నాను. ఇక నాకు అత్యంతప్రీతిపాత్రమైన మిత్రులు శ్రీమాన్ ఈయుణ్ణి అళహశింగరాచార్యులు. మొదటినుంచీ కూడా దాసుడి కృషికి– ఆళ్వారుల ప్రబంధాలలోనైతేనేమి, భగవద్రామానుజుల శ్రీభాష్యాది గ్రంథాలలోనైతేనేమి – సహాయంగా ఉంటూ, అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తూ వెన్నుదన్నుగా ఉన్నారు. వారు తమ అమూల్యమైన మంగళాశాసనాన్ని అందించేరు.

2,3 అధ్యాయాల అనువాదాలను చక్కగా ఆమూలాగ్రంగా అనుభవించి, తమ అమూల్యమైన అభిప్రాయాన్ని తెలియజేసి, దాసుడికి ప్రోత్సాహాన్ని అందించినవారు శ్రీమాన్ శ్రీవైష్ణవరత్న కోడూరు లక్ష్మణాచార్యస్వామి, శ్రీమాన్ Prof.P.T.G. యతిరాజ సంపత్కుమారాచార్యులు. చతుర్థాధ్యాయాన్నికూడా తెనిగించమని ప్రోత్సహించి, ఈ నాలుగవ అధ్యాయాన్నికూడా పూర్తిగా అనుభవించి తమ మంగళాశాసనాలను అందించేరు. వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇక తత్త్వరత్నాకరులు, తట్టా విజయరాఘవాచార్యులవారు దాసుడి కృషిని చూసి ఆసాంతం పరిశీలించి తమ సంతోషాన్ని, ఆమోదాన్నీ తెలుపుతూ, దాసుడికి మంగళాశాసనాలు ప్రసాదించేరు. అదేవిధంగా శ్రీమాన్ తి.గు. శ్రీమన్నారాయణా–చార్యులవారు, ఈ అనువాదాన్ని ప్రోత్సహిస్తూ దాసుడిని సన్మానిస్తూ మంగళాశాసనాలు ప్రసాదించేరు. ఇలా ఇంతమంది శ్రేయోభిలాషుల, మంగళాశాసనాలతో దాసుడు ఉబ్బి తబ్బిబ్బైన సందర్భంలో వారందరికీ ఎన్నిసారులు కృతజ్ఞతలు చెప్పినా, అవి వారి అభిమానాలకీ, వారి మంగళాశాసనాలకీ సాటికాదుగదా! ఆండాళ్ తల్లి సాయించినట్లుగా, తలైయల్లాల్ కైమ్మారిల్లైయే!

మా ఆచార్యులైన శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యులవారు మాకు అనూచానంగా వస్తూన్న శ్రీభాష్యంలో విషయావగాహనచేయించే కాలక్షేపం సాయిస్తే, తమ రచనలద్వారా దాసునికి శ్రీభాష్యంలో రుచిని పెంచి ఇంకా ఇంకా దానిమీద కృషిచేయించిన మహాపండితులు శ్రీమాన్ శ్రీ.న.చ. రఘునాథాచార్యులవారు. మా ఆచార్యులు, శ్రీమాన్ శ్రీ.న.చ. రఘునాథాచార్యస్వామివారు, మా కులదైవం శ్రీనివాస పెరుమాళ్ అడుగడుగునా దాసుని అనుగ్రహించి, ఈ నాలుగవ అధ్యాయంకూడా పూర్తిచేయ గలిగేటట్లు తగిన సాధనసంపత్తిని కటాక్షించి దాసుడిచేత పూర్తిచేయించిన ఉపకారానికి దాసుడు కృతజ్ఞతని ప్రకటించుకోవటం తప్ప ప్రత్యుపకారం ఏమి చేయగలడు?

నన్ను ఈ గ్రంథరచనకి ప్రోత్సహించి, ప్రచురణకి నడుముకట్టిన అభిమానులు, హితైషులూ చిరంజీవి శ్రీవైష్ణవరత్న శ్రీమాన్ కోదూరి లక్ష్మణాచార్యులు, చిరంజీవి పాల్వంచ తిరుమల గుదిమెళ్ళ యతిరాజసంపత్కుమారాచార్యులు. వీరు ఎన్నో ప్రయాసలకి ఓర్చి, ప్రచురణకి సంకల్పించి,అవిరణమైన కృషి చేసి, అన్ని అవరోధాలనూ అధిగమించి, ఈ గ్రంథాన్ని బైటికి తెచ్చేరు. వారిద్దరికీ అనేక మంగళాశాసనములు చేస్తూ శ్రీనివాసపెరుమాళ్ వారికి సంపూర్ణాయు రారోగ్యైశ్వర్యములను ప్రసాదించి, ఇతోధికంగా భగవద్భాగవతాచార్యకైంకర్యప్రాప్తిని వారికి కలిగించవలెనని శ్రీనివాసుడిని ప్రార్థిస్తున్నాను. ఈ గ్రంథం కూర్పులో గ్రాఫిక్స్ని చక్కగా అమర్చి గ్రంథం అందంగా రావటానికి శ్రీమాన్ ఒద్దిపట్టి రామచంద్రమూర్తిగారు చేసిన సహాయం అద్వితీయమైనది. వారికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటూ, వారికి శ్రీనివాసపెరుమాళ్ ఆయురారోగ్యైశ్వర్యములను భగవద్భాగవతాభిమానసంపదను ప్రసాదించి వారిని చల్లగా చూడాలని దాసుడు ప్రార్థిస్తున్నాడు.

ఈ ఆంధ్రీకరణంలో దొర్లిన దోషములు దాసుని అజ్ఞానంచేత వచ్చినవిగా భావించి విజ్ఞులు పండితులు క్షమించి వాటిని పరిగ్రహించుతారని ఆశిస్తున్నాను. విశేషములన్నీ కూడా శ్రీమాన్ మా ఆచార్యులు శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యులవారు, శ్రీ.న.చ. రఘునాథాచార్యులవారు, శ్రీమాన్ పురిశై కృష్ణమాచార్యులవారి కటాక్షములుగా పాఠకులు గ్రహించగలరని మనవి చేసుకుంటున్నాడు.

హైదరాబాద్ — శ్రీభాష్యం శ్రీనివాసరామానుజదాసః.

27-10-2020

# విషయసూచిక

ఈ అధ్యాయంలోనున్న సూత్రముల వివరము (పుటసంఖ్య తెలుగువ్యాఖ్యానములోనిది)

## మొదటి పాదము (ఆవృత్తిపాదము)

**1. ఆవృత్త్యధికరణము (4-1-1)**

1. ఆవృత్తిరసకృదుపదేశాత్ (4-1-1) (470) 1
2. లిఙ్గాచ్చ (4-1-2) (471) 6

**2. ఆత్మత్వోపాసనాధికరణము (4-1-2)**

1. ఆత్మేతి తూపగచ్ఛన్తి గ్రాహయన్తి చ (4-1-3) (472) 8

**3. ప్రతీకాధికరణము (4-1-3)**

1. న ప్రతీకే న హి సః (4-1-4) (473) 13
2. బ్రహ్మదృష్టిరుత్కర్షాత్ (4-1-5) (474) 15

**4. ఆదిత్యాదిమత్యధికరణము (4-1-4)**

1. ఆదిత్యాదిమతయశ్చాఙ్గ ఉపపత్తేః (4-1-6) (475) 15

**5. ఆసీనాధికరణము (4-1-5)**

1. ఆసీనః సంభవాత్ (4-1-7) (476) 17
2. ధ్యానాచ్చ (4-1-8) (477) 19
3. అచలత్వంచాపేక్ష్య (4-1-9) (478) 19
4. స్మరన్తి చ (4-1-10) (479) 20
5. యత్రైకాగ్రతా తత్రావిశేషాత్ (4-1-11) (480) 20

**6. ఆప్రయాణాధికరణము (4-1-6)**

1. ఆప్రయాణాత్ తత్రాపి హి దృష్టమ్ (4-1-12) (481) 21

**7. తదధిగమాధికరణము (4-1-7)**

1. తదధిగమ ఉత్తరపూర్వాఘయోరశ్లేషవినాశౌ తద్వ్యపదేశాత్ (4-1-13) (482) 23

**8. ఇతరాధికరణము (4-1-8)**

1. ఇతరస్యాప్యేవమసంశ్లేషః పాతే తు (4-1-14) (483) 30

**9. అనారబ్ధకార్యాధికరణము (4-1-9)**

1. అనారబ్ధకార్యే ఏవ తు పూర్వే తదవధేః (4-1-15) (484) 34

**10. అగ్నిహోత్రాద్యధికరణము (4-1-10)**

1. అగ్నిహోత్రాది తు తత్కార్యాయైవ తద్దర్శనాత్ (4-1-16) (485) 36
2. అతోన్యాపి హ్యేకేషాముభయోః (4-1-17) (486) 39
3. యదేవ విద్యయేతి హి (4-1-18) (487) 39

**11. ఇతరక్షపణాధికరణము (4-1-11)**

1. భోగేనతు ఇతరే క్షపయిత్వాథ సంపద్యతే (4-1-19) (488) 41

**రెండవ పాదము (ఉత్క్రాన్తిపాదము)**

**1. వాగధికరణము (4-2-1)**

1. వాఙ్మనసి దర్శనాత్ శబ్దాశ్చ (4-2-1) (489) 45
2. అత ఏవ సర్వాణ్యను (4-2-2) (490) 48

**2. మనోధికరణము (4-2-2)**

1. తన్మనః ప్రాణ ఉత్తరాత్ (4-2-3) (491) 50

**3. అధ్యక్షాధికరణము (4-2-3)**

1. సోధ్యక్షే తదుపగమాదిభ్యః (4-2-4) (492) 52

**4. భూతాధికరణము (4-2-4)**

1. భూతేషు తచ్ఛ్రుతేః (4-2-5) (493) 53
2. నైకస్మిన్ దర్శయతో హి (4-2-6) (494) 55

**5. ఆసృత్యుపక్రమాధికరణము (4-2-5)**

1. సమానా చాసృత్యుపక్రమాదమృతత్వం చానుపోష్య (4-2-7) (495) 56
2. తదాపీతేస్సంసారవ్యపదేశాత్ (4-2-8) (496) 59
3. సూక్ష్మం ప్రమాణతశ్చ తథోపలబ్ధేః (4-2-9) (497) 60
4. నోపమర్దేనాతః (4-2-10) (498) 62
5. అస్యైవ చ ఉపపత్తేరూష్మా (4-2-11) (499) 63
6. ప్రతిషేధాదితిచేన్న శారీరాత్స్పృష్టో హ్యేకేషామ్ (4-2-12) (500) 63

7. స్మర్యతే చ (4-2-13) (501) 70

**6. పరసంపత్త్యధికరణము (4-2-6)**

1. తాని పరే తథా హ్యాహ (4-2-14) (502) 71

**7. అవిభాగాధికరణము (4-2-7)**

1. అవిభాగో వచనాత్ (4-2-15) (503) 74

**8. తదోకోధికరణము (4-2-8)**

1. తదోకో(గ్రజ్వలనం తత్ప్రకాశితద్వారో విద్యాసామర్థ్యాత్ తచ్ఛేషగత్యనుస్మృతియోగాచ్చ హార్దానుగృహీతః శతాధికయా (4-2-16) (504) 76

**9. రశ్మ్యనుసారాధికరణము (4-2-9)**

1. రశ్మ్యనుసారీ (4-2-17) (505) 80

**10. నిశాధికరణము (4-2-10)**

1. నిశి నేతి చేన్న సమ్బన్ధస్య యావద్దేహిభావిత్వాద్దర్శయతి చ (4-2-18) (506) 86

**11. దక్షిణాయనాధికరణము (4-2-11)**

1. అతశ్చాయనేపి దక్షిణే (4-2-19) (507) 89
2. యోగినః ప్రతి స్మర్యేతే స్మార్తే చైతే (4-2-20) (508) 93

## 3వ పాదము (గతిపాదము)

**1. అర్చిరాద్యధికరణము (4-3-1)**

1. అర్చిరాదినా తత్ప్రథితేః (4-3-1) (509) 95

**2. వాయ్వధికరణము (4-3-2)**

1. వాయుమబ్దాదవిశేషవిశేషాభ్యామ్ (4-3-2) (510) 101

**3. వరుణాధికరణము (4-3-3)**

1. తటితోధివరుణస్సమ్బన్ధాత్ (4-3-3) (511) 104

**4. ఆతివాహికాధికరణము (4-3-4)**

1. ఆతివాహికా స్తల్లిఙ్గాత్ (4-3-4) (512) 108
2. వైద్యుతేనైవ తతః తచ్ఛ్రుతేః (4-3-5) (513) 110

### 5. కార్యాధికరణము (4-3-5)


1. కార్యం బాదరిః అస్య గత్యుపపత్తేః (4-3-6) (514) 111
2. విశేషితత్వాచ్చ (4-3-7) (515) 113
3. సామీప్యాత్తు తద్వ్యపదేశః (4-3-8) (516) 115
4. కార్యాత్యయే తదధ్యక్షేణ సహాతః పరమభిధానాత్ (4-3-9) (517) 116
5. స్మృతేశ్చ (4-3-10) (518) 116
6. పరం జైమినిర్ముఖ్యత్వాత్ (4-3-11) (519) 117
7. దర్శనాచ్చ (4-3-12) (520) 118
8. న చ కార్యే ప్రత్యభిసన్ధిః (4-3-13) (521) 119
9. అప్రతీకాలమ్బనాన్నయతీతి బాదరాయణ ఉభయథా చ దోషాత్తత్క్రతుశ్చ (4-3-14) (522) 120
10. విశేషం చ దర్శయతి (4-3-15) (523) 123


## 4వ పాదము (ముక్తిపాదము)

### 1. సంపద్యావిర్భావాధికరణము (4-4-1)


1. సంపద్యావిర్భావః స్వేన శబ్దాత్ (4-4-1) (524) 126
2. ముక్తః ప్రతిజ్ఞానాత్ (4-4-2) (525) 130
3. ఆత్మా ప్రకరణాత్ (4-4-3) (526) 131


### 2. అవిభాగేనదృష్టత్వాధికరణము (4-4-2)


1. అవిభాగేన దృష్టత్వాత్ (4-4-4) (527) 133


### 3. బ్రాహ్మాధికరణము (4-4-3)


1. బ్రాహ్మేణ జైమినిరుపన్యాసాదిభ్యః (4-4-5) (528) 137
2. చితి తన్మాత్రేణ తదాత్మకత్వాదిత్యౌడులోమిః (4-4-6) (529) 138
3. ఏవమప్యుపన్యాసాత్పూర్వభావాదవిరోధం బాదరాయణః (4-4-7) (530) 140


### 4.సంకల్పాధికరణము (4-4-4)


1. సఙ్కల్పాదేవ తచ్ఛ్రుతేః (4-4-8) (531) 142